ప్రజాశక్తి

శనివారం 22 నవంబర్ 2025 8 పేజీలు





గుంటూరు పల్నాడు

పశ్చిమ బైపాస్ రోడ్డులోనూ టోల్ బాదుడు

- కాజకు సమీపంలో కొనసాగుతున్న టోల్ గేటు
- వెంకటపాలెం వద్ద మరో టోల్ గేటు ఏర్పాటు
- విశాఖ, హైదరాబాద్ మార్గాల్లో వాహనాలకు అనుమతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మంగళగిరి మండలం కాజ నుంచి గుండుగొలను వరకు మంగళగిరి, తాడేపల్లి, విజయవాడ, ఏలూరు నగరాలు తగలకుండా జాతీయ రహదారిని కలిపే పశ్చిమ బైపాస్ రోడ్డుపై వాహనాల రాకపోకలకు ప్రారంభమయ్యాయి. వాహనాల ప్రారంభానికి ముందు రాజధానికి సమీపంలోని వెంకటపాలెం వద్ద టోల్ గేట్‌ను ఏర్పాటు చేశారు. నిబంధనల ప్రకారం 80 కిలో మీటర్ల వరకు ఒకే టోల్‌గేటు ఉండాలి. ప్రస్తుతం పాత ఐదో నంబరు జాతీయ రహదారిపై కాజ వద్ద టోల్ గేటు 25 ఏళ్ల నుంచి కొనసాగుతోంది. కాజ నుంచి వెంకటపాలేనికి కేవలం 15 కిలో మీటర్ల దూరం ఉంది. వెంకటపాలెం వద్ద టోల్ గేటు ఏర్పాటు చేయడంతో కాజ వెస్టుబైపాస్ నుంచి అటు హైదరాబాద్ వెళ్లేవారు, ఇటు విశాఖపట్నం వైపు వెళ్లేవారి నుంచి టోల్ ఫీజులు వసూలుకు కాంట్రాక్టరుకు అవకాశం ఏర్పడింది. ప్రస్తుతం పశ్చిమ బైపాస్ ప్యాకేజి-3 విశాలమైన రహదారిపై వాహనాల రాకపోకలను ప్రారంభించారు.



వెంకటపాలెం వద్ద ఏర్పాటు చేసిన టోల్‌గేట్



వెంకటపాలెం వద్ద అండర్ పాస్

హైదారబాద్-విశాఖపట్నం మధ్య ప్రయాణించే వారికి ఈ రహదారి ట్రాఫిక్ సమస్యనుంచి విముక్తి కల్పిస్తుంది. రెండు రోజుల క్రితం రాకపోకలకు శ్రీకారం చుట్టారు. దీంతో విజయవాడనగరంలో ప్రవేశించకుండా నందిగామ మీదుగా హైదరాబాద్‌కు వెళ్లేందుకు కృష్ణానదిపై గొల్లపూడి వద్ద దిగేలా బైపాస్ రోడ్డు పూర్తిచేశారు. రాజదాని వద్ద వెంకటపాలెం నుంచి గొల్లపూడి వరకు కృష్ణానదిపై భారీ బ్రిడ్జిని నిర్మించారు. గొల్లపూడి నుంచి చినఅవుటుపల్లి, గన్నవరం మీదుగా జాతీయ రహదారికి అనుసంధానం చేస్తూ ఏలూరు నగరంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేలా మొత్తం బైపాస్ మార్గంలో గుండుగొలను వద్ద కలిసేలా ఈ

2లో

డిసిసిబిలో ఇద్దరు జిఎంల సస్పెన్షన్

- అధికారులు, ఉద్యోగులపై వేటుకు పాలకవర్గం సిఫార్సు
- 796 మందిపై సివిల్, 186మందిపై క్రిమినల్ చర్యలు
- నల్లపాడు బ్రాంచి పరిధిలో రూ.22.25 కోట్ల అక్రమాలు జరిగినట్టు నిర్ధారణ



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై పలు చర్యలు తీసుకుంటూ బ్యాంకు పాలక వర్గం శుక్రవారం నిర్ణయం తీసుకుంది. బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇద్దరు జిఎంలను సస్పెండ్ చేస్తూ తీర్మానం ఆమోదించారు. డిసిసిబి నల్లపాడు బ్యాంకు శాఖల్లో అక్రమాల్లో భాగస్వాములైన 796 మంది బినామి రైతులపై సివిల్, 186 మందిపై క్రిమినల్, 27 మంది ఉద్యోగులు, అధికారులపై క్రమ శిక్షణా చర్యలు తీసుకోవాలని పాలకవర్గం తీర్మానం ఆమోదించింది.

వైసిపి ప్రభుత్వ హయాంలో మాజీ ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు నేతృత్వంలో అక్రమాలు జరిగినట్టు అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. వీటిపై విచారణ జరపాలని గత జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విచారణ అనంతరం రూ.22.25 కోట్ల అవకతవకలు జరిగినట్టు సహకార శాఖ అధికారి రామారావు నేతృత్వంలోని విచారణ కమిటీ నిర్ధారించింది. కోల్డ్ స్టోరేజిలోని సరుకుపై ఇచ్చిన ఫ్లెడ్జ రుణాలు రూ.13.15 కోట్లు, మెప్మా పరిధిలోని బోగస్ స్వయం సహాయక సంఘాలకు రూ.6.05 కోట్లు, డిఆర్‌డిఎ పరిధిలో బోగస్ స్వయం సహాయ సంఘాలకు రూ.1.41 కోట్లు బోగస్ రుణాలుగా ఇచ్చినట్టు గుర్తించారు. జగనన్న మహిళా ధీమా పథకం కింద రూ.1.2 కోట్లు నిబంధనలకు విరుద్ధంగా రుణాలు ఇచ్చినట్టు తేలింది. దీర్ఘకాలిక వ్యక్తిగత రుణాల ద్వారా నిబంధనలకు విరుద్ధంగా రూ.37 లక్షలు రుణాలు ఇచ్చారు. మొత్తంగా 22.25 కోట్ల నిధులు దుర్వినియోగమైనట్టు గుర్తించారు. ఈ అక్రమాలకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలపై శుక్రవారం జరిగిన పాలకమండలి సమావే శంలో చర్చించారు.

2లో



ఒకే ప్రశ్న మూడుసార్లు!

- ఎం.కామ్ పరీక్షలో గందరగోళం
- విద్యార్థులు గుర్తించడంతో - సెట్-2 జారీ

ప్రజాశక్తి - గుంటూరు రూరల్

ఎం.కామ్ మూడో సెమిస్టర్ నాలుగో పేపర్ పరీక్షలో శుక్రవారం గందరగోళం చోటుచేసుకుంది. ఇన్కమ్ టాక్స్ లాస్ అండ్ ప్రాక్టీస్ అనే పేపర్లో 2బి, 3ఎ, 4ఎలలో ఒకే ప్రశ్న మూడుసార్లు ఇచ్చారు. వర్సిటీ క్యాంపస్‌తో పాటు అనుబంధ కళాశాలల సెంటర్లలో కూడా ఈ పరీక్షను నిర్వహించారు. పరీక్షా పత్రం లోపాలను విద్యార్థులు గమనించి ఇన్విజిలేటర్‌ల దృష్టికి తీసుకువెళ్లారు. ఇన్విజిలేటర్‌లు వర్సిటీలోని సంబంధిత అధికారులకు నివేదించారు. తర్వాత ఈ పరీక్షా పత్రాన్ని ఆపేసి సెట్-2 పేపర్‌ను కొంత సమయం తర్వాత విద్యార్థులకు అందించారు. అనంతరం అనుబంధ కళాశాలలకు నూతన ప్రశ్నాపత్రాన్ని పంపించారు. దీంతో ఎం.కామ్ పరీక్ష ఆలస్యంగా ప్రారంభమై అదనపు సమయాన్ని కేటాయించారు. తొలిరోజు పరీక్ష పేపర్లు చేతిరాతతో అందివ్వగా, ఎమ్మెస్సీ ఫిజిక్స్ పేపర్‌లో కూడా మార్కులు సూచిక ప్రింటింగ్‌లో తప్పిదాలు దొర్లినట్లు విద్యార్థులు చెబుతున్నారు. దీనిపై పరీక్షల కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎం.సుబ్బారావు వివరణ ఇస్తూ ఎం.కామ్ పరీక్షలో తప్పిదాన్ని ఇన్విజిలేటర్ ద్వారా తెలుసుకొని రెండో సెట్‌ను విద్యార్థులకు అందించామని చెప్పారు.

మాదకద్రవ్యాలు సరఫరా చేస్తున్న ఇద్దరు అరెస్టు 2లో



మాట్లాడుతున్న నాగమల్లేశ్వరరావు

తేమ పేరుతో తిరస్కరణ సరికాదు

- ధాన్యాన్ని మద్దతు ధరకు కొనాలి : కౌలురైతు సంఘం
- 26న కార్మిక, కర్షక నిరసన జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-గుంటూరు

వరిధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు కొనగోలు చేయాలని, ఈనెల 26న జరిగే కార్మిక, కర్షక నిరసనను జయప్రదం చేయాలని కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి మన్నవ నాగమల్లెశ్వరరావు కోరారు. బ్రాడీపేట లోని సంఘం జిల్లా కార్యాలయంలో కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బొట్ల రామకృష్ణ అధ్యక్షతన శు క్రవారం జరిగిన సమావేశంలో నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో వరికోతలు ప్రారంభమయ్యాయని, తుపాను హెచ్చరికల నేపథ్యంలో ప్రైవేటు వ్యాపారులు తక్కువ ధరలకు కొంటున్నారని అన్నారు. ప్రభు త్వం మద్దతు ధర క్వింటాళ్‌కు రూ.2389లు ప్రకటించినా తేమ శాతం అధికంగా ఉందని కొనుగోలు కేంద్రాల్లో తిరస్కరించడం సరికాద న్నారు. తేమతో సంబంధం లేకుండా ప్రభుత్వ మే మద్దతు ధరకు కొని రైతుల్ని ఆదుకోవాలని కోరారు. సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ భూ యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులిచ్చి పంట రుణా లు మంజూరు చేయాలని, అన్నదాత సుఖీభవ పథకాన్ని కౌలు రైతులకు వర్తింప చేసి రూ.20 వేల పెట్టుబడి సాయాన్ని ఒకేసారి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటీవల సంభవించిన తుపాను వల్ల జిల్లాలో ప్రత్తి, మినుము పూర్తిగా దెబ్బతిన్నాయని, వారికి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. సమావేశంలో నాయకులు పి.కృష్ణ, వై.నాగేశ్వరరావు, ఎన్.నిలాంబరం పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగిపై సస్పెన్షన్ వేటు

ప్రజాశక్తి - తెనాలి

వార్డు సచివాలయంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీ పై సస్పెన్షన్ వేటు పడింది. మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. స్థానిక 19వ వార్డులోని 23వ సచివాలయంలో శామ్యూల్ డైమండ్ బాబు వార్డ్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. ఈనెల 17న రాత్రి 10.30కు ఓ మహిళతో కలిసి సచివాలయంలోకి వెళ్లడాన్ని స్థానికులు గమనించి ప్రశ్నించారు. హడావిడిగా అక్కడ నుంచి వారిద్దరూ వెళ్లిపోయారు. దీనిపై సచివాలయం భవన యజమాని, చుట్టుపక్కల వారు మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై మున్సిపల్ అధికారులు గోప్యత పాటించినా ఆ నోట ఈ నోట ఉన్నతాధికారులకు విషయం తెలియడంతో విచారణ జరిపించాలని ఆదేశించినట్లు సమాచారం. ఫలితంగా మున్సిపల్ మేనేజర్ విల్సన్ జయకర్‌ను విచారణ అధికారిగా కమిషనర్ నియమించారు. విచారణలో వాస్తవాలు వెల్లడిస్తూ నివేదిక కమిషనర్‌కు సమర్పించడంతో ఆయన డైమండ్ బాబును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సచివాలయానికి నకిలీ తాళాలు కూడా డైమండ్‌బాబు ఉపయోగించినట్టు విచారణలో గుర్తించారు.

వార్త మెయిన్‌లో



గండి పడిన ప్రదేశంలో మరమ్మతులు

సాగర్ కుడికాల్వకు గండి

మెదడు, నరాల సంబంధిత వ్యాధులపై రేపు ఆరోగ్య సభ

ప్రజాశక్తి-గుంటూరు

అవగాహన సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 23న అరండల్‌పేట 15/1, కుబేరా టవర్స్‌లోని అవగాహన కార్యాలయంలో మెదడు, నరాల సంబంధిత వ్యాధులపై ఆరోగ్య సభ నిర్వహి స్తున్నట్లు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆరోగ్యసభలో ప్రధానవక్తగా ప్రముఖ న్యూరాల జిస్ట్ డాక్టర్ సిహెచ్ పవన్ కుమార్ పాల్గొంటారన్నారు. మెదడు, నాడీవ్యవస్థ రుగ్మతల నిర్ధారణ, చికిత్సల గురించి తెలియజేయ డమే కాక అల్జీమర్స్ వ్యాధి, వెన్నుపూస సమస్యలు, మెదడు వాపు, మూర్ఛ, మైగ్రేన్, వ్యాస్క్యులర్ వైకల్యాలు, పార్కిన్‌సన్ వ్యాధి, నిద్ర రుగ్మతలు, వణుకు, మెడ, వీపు, వెన్నెముకలో నొప్పి, మానసిక సమస్యలు తదితరాలపై వివ రంగా మాట్లాడతా రన్నారు. కావున ఆరోగ్యాభిలాషులు అందరూ పాల్గొనాలని కోరారు.

42వ డివిజన్‌లో సీసీ రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలోని 42వ డివిజన్‌లో జర్నలిస్టు కాలనీలో నూతనంగా నిర్మించే సిమెంట్ రోడ్డుకు డివిజన్ కార్పొరేటర్ బొడ్డుపల్లి స్మితపద్మజ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొడ్డుపల్లి చెన్నయ్య, అసిస్టెంట్ ఇంజినీర్ చైతన్య, వర్క ఇన్‌స్పెక్టర్ డి.ఈశ్వర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న కాలేజి సెక్రెటరీ, ప్రిన్సిపాల్

ఎన్ఎస్ఎస్ నేషనల్ క్యాంప్‌నకు టిజెపిఎస్ విద్యార్థి

ప్రజాశక్తి-గుంటూరు

నేషనల్ ఇంట్రిగేషన్ క్యాంప్‌నకు టిజెపిఎస్ కాలేజి డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కె.నరేష్ ఎంపికయ్యాడని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బివిహెచ్.కామేశ్వర శాస్త్రి తెలిపారు. డిసెంబర్ 9 నుండి 18వ తేది వరకు హిమాచల్ ప్రదేశ్‌లో జరిగే శిక్షణలో పాల్గొంటాడని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ కె.వి.బ్రహ్మం, ప్రిన్సిపాల్ డాక్టర్ కామేశ్వరశాస్త్రి, జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి డాక్టర్ జె.వి.సుధీర్‌కుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారిణి ఆర్.జయశైలజ ఇతర అధ్యాపకులు నరేష్‌కు అభినందనలు తెలియచేశారు.


చెరువును పరిశీలిస్తున్న కమిషనర్

శిల్పారామం చెరువుకు ప్రహరీ నిర్మించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఆర్‌టిఐ కార్యాలయం సమీపంలోని శిల్పారామం పక్కన ఉన్న చెరువుకి కాంపౌండ్‌వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ శిల్పారామం, పట్టాభిపురం తదితర ప్రాంతాల్లో ప్రాంతాల్లో పర్యటించి, అభివద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి, సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శిల్పారామం పక్కనే ఉన్న చెరువుకి కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే పనులను ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. స్వర్ణభారతి నగర్ నుండి అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మాణ పనులపై కూడా అంచనాలు సిద్దం చేయాలన్నారు.అనంతరం పట్టాభిపురంలో ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాలను పరిశీలించారు. పర్యటనలో ఏపి శిల్పారామం చైర్‌పర్సన్ చేరేడ్డి మంజులా రెడ్డి, కార్పొరేటర్ బి.స్మితపద్మజ, డిఈఈ రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.


వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు.. పక్కన ముసుగులో నిందితులు

మాదకద్రవ్యాలు సరఫరా చేస్తున్న ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మాదగ ద్రవ్యాలను సరఫరా చేస్తున్న ఇద్దర్ని నల్లపాడు పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను డిఎస్‌పి భానోదయ శుక్రవారం నల్లపాడు పోలీసు స్టేషన్‌లో వెల్లడించారు. అంకిరెడ్డిపాలెం 'వై' జంక్షన్ సమీపంలో ఎమ్‌డిఎంఎ మత్తు పదార్థాలను సరఫరా చేస్తుండగా పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. బెంగుళూరుకు చెందిన విశాల్‌సింగ్ చౌహాన్, గుంటూరుకు చెందిన బత్తుల శ్రీనివాస్ అనే ఇద్దరు యువకులు వీటి క్రయ, విక్రయాల్లో కీలక భూమిక పోషిస్తున్నారు. వీరిద్దరిపై గతంలోనే నల్లపాడు పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. విశాల్ సింగ్ చౌహాన్‌కు బెంగుళూరుకు చెందిన సంజయ్ అనే వ్యక్తి ద్వారా డ్రగ్స్ సరఫరా అవుతున్నాయి. 11 గ్రాముల ఎమ్‌డిఎంఎ మత్తు పదార్థాలను బెంగుళూరు నుంచి విశాల్ సింగ్‌కు పంపగా అతను బత్తుల శ్రీనుతో కలిసి విక్రయించేందుకు వారికి తెలిసిన విజయసాగర్, ఖాజా అనే వ్యక్తులను కలిసేందుకు 'వై' జంక్షన్ వద్దకు వెళ్తుండగా పోలీసులు అరెస్టు చేశారు. కేసును నల్లపాడు సిఐ వంశీధర్ దర్యాప్తు చేస్తున్నారు.

డిసిసిబిలో ఇద్దరు జిఎంల సస్పెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

జనరల్ మేనేజర్లుగా పనిచేస్తున్న మాజీ సిఈవో టి.కృష్ణవేణి, అజయ్ కుమార్‌లను సస్పెండ్ చేశారు. వివిధ స్థాయిలో పనిచేస్తున్న 27 మంది ఉద్యోగులపైనా చర్యలకు కమిటీ సిఫార్సు చేయగా వీటిని సమావేశం ఆమోదించింది. అక్రమాలకు పాల్పడిన వారిలో పలువురు వైసిపి నేతలు న్నారు. క్షేత్రస్థాయిలో వీరిని గుర్తించి వారిపై క్రిమనల్ చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేశారు. కోల్డ్ స్టోరేజీల్లో అక్రమ రుణాలకు సంబంధించి రాఘవేంద్ర కోల్డ్ స్టోరేజి యాజమాన్యం, విశ్వసాయి ఫుడ్స్, కోల్డ్ స్టోరేజి యాజమాన్యాలపై ఇతర సంబంధిత వ్యక్తుల, సిబ్బందిపై సెక్షన్ 51 విచారణ నివేదిక ప్రకారం సివిల్ క్రిమినల్ చర్యలకు పాలక మండలి సిఫార్సు చేసింది. ప్లెడ్జి రుణాలకు 191 మంది, మెప్మా రుణాలలో 212 మంది, డిఆర్‌డిఎ ద్వారా స్వయం సహాయక రుణాలలో 60 మంది, వ్యక్తిగత రుణాలకు 320 మంది, దీర్ఘకాలిక రుణాలకు సంబంధించి 13 మందిపై చర్యలకు సిఫార్సులను జిల్లా అధికారులకు పంపారు. బ్యాంకు సిబ్బంది 10 మంది, డిఆర్‌డిఎ నుంచి ఆరుగురు, మెప్మా నుంచి 11 మంది ఉద్యోగులను బాధ్యులుగా చర్యలుకు సిఫార్సులకు సమావేశం ఆమోదం తెలిపింది.

పశ్చిమ బైపాస్ రోడ్డులోనూ టోల్ బాదుడు

(మొదటి పేజీ తరువాయి)

రహదారి ప్రణాళిక రూపొందించారు. ప్రస్తుతం గొల్లపూడి నుంచి చిన అవుట్‌పల్లి వరకు 30 కిలో మీటర్ల మేరకు నాలుగు లైన్ల రోడ్డు పూర్తయింది. దీంతో హైదరాబాద్ నుంచి వచ్చే వారు విజయవాడ నగరంలోకి ప్రవేశించకుండా నేరుగా గన్నవరం-చినఅవుటుపల్లి వద్దకు వెళ్లేలా రహదారిని నిర్మించారు. ఇప్పటి వరకు విశాఖపట్నం-హైదరాబాద్ మధ్య రాకపోకలు సాగిచేవారు విజయవాడ మీదుగా వెళ్లాల్సి వచ్చేది. చినఅవుట్‌పల్లి నుంచి విజయవాడ దాటి హైదరాబాద్ వెళ్లాలంటే ఈ బైపాస్ మార్గం మీదుగా ఎక్కువ సమయం పట్టేది. ఇప్పుడు బైపాస్ వల్ల 30 నిమిషాల్లో గొల్లపూడికి చేరుకోవచ్చు. అటు హైదరాబాద్, ఇటు విశాఖ వెళ్లేందుకు భారీ వాహనాలకు కూడా శుక్రవారం నుంచి అనుమతి ఇచ్చారు. ఇప్పటి వరకు ఆకాశ మార్గంలో అడ్డంకిగా ఉన్న విద్యుత్ టవర్లను కూడా తొలగించారు. పశ్చిమ బైపాస్ అధికారికంగా ప్రారంభించనున్నారు. ఆ తరువాతనే టోల్ గేటు కూడా ప్రారంభం అవుతుందని అధికారులు తెలిపారు.

అన్నదాత సుఖీభవ పథకాన్ని కౌలు రైతులకు వర్తింపజేయాలి

ప్రజాశక్తి - పెదకాకాని

అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడి సహాయాన్ని కౌలు రైతులకు వర్తింపజేసి ఇవ్వాలని,కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పాశం రామారావు కోరారు. శుక్రవారం మండల కేంద్రమైన పెదకాకానిలో కౌలు రైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సంకురి నీలాంబరం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాశం రామారావు మాట్లాడారు. రాష్ట్రంలో 70 శాతం వ్యవసాయ భూమిని కౌలు రైతులే సాగు చేస్తున్నారని, పెట్టుబడి సాయం కౌలు రైతులకు అనడం లేదన్నారు.టిడిపి ప్రభుత్వం యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి పంటను మంజూరు చేస్తామని హామీ ఇచ్చిందని దానిని అమలు చేయాలన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ వరి ధాన్యాన్ని ప్రభుత్వ నిర్ణయించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఇటీవల కురిసిన భారీ తుపాన్లకు కౌలు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. అనంతరం 9 మందితో నూతన కమిటీని, అధ్యక్ష కార్యదర్శులుగా సంకురి నీలాంబరం, ఆకుల సాయి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా నన్నే సాహెబ్, సహాయ కార్యదర్శిగా శ్రీనివాసరావు ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మేడ పెద్ద వెంకటేశ్వర్లు,కాకాని శివప్రసాద్,బొట్టు సాంబశివరావు, దర్శి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాజధాని వారికి ఇచ్చినట్లు పరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

రాజధాని ప్రాంతవాసులకు భూములు తీసుకొని పరిహారం ఇచ్చినట్లు తమకు కూడా ఇవ్వాలని జలాల్పురం గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. మండలంలోని జలాల్పురం గ్రామంలో సుమారు వందమంది రైతులకు 138 ఎకరాలు భూములు ఓఆర్ఆర్ కింద అవకాశం ఉందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో రైతులు సమావేశం అయ్యారు. రాజధాని రైతులకు ఇచ్చినట్లు పరిహారం ఇవ్వటం, అలా కుదరని పక్షంలో మార్కెట్ ధర ప్రకారం రెండున్నర రేట్లు ఇవ్వాలని తీర్మానం చేశారు. ఈ క్రమంలో రైతు సంఘం కమిటీ ఏర్పాటు చేశారు. కమిటీ బాధ్యులుగా సిహెచ్ మస్తాన్రావు, ఎం వెంకట్రావు, టి శ్రీనివాసరావు, వి సాంబశివరావు, ఎం జంగమయ్య, ఆర్లయ్య గ్రామ పెద్దలు ఏ లక్ష్మీనారాయణ, ఎస్ గోపి, ఇంకా పలువురు పార్టీలకు అతీతంగా పాల్గొన్నారు.

షేక్ రహంతుల్లాకు సత్కారం

ప్రజాశక్తి - పొన్నూరు

జమాతే ఉలమా ఏ హింద్ పొన్నూరు మండల అధ్యక్షుడు ఎన్నికైన షేక్ రహంతుల్లా కు జినతుల్ ఉలూమ్ మదరసా ఆధ్వర్యంలో శుక్రవారం సత్కారం జరిగింది. మదరస కమిటీ సభ్యులు పట్టణ ప్రముఖులు ఆయనను దశ్శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇప్పటికే అనేక పదవులతో సేవ చేస్తున్న రహంతుల్లా పట్టణ మండల పరిధిలోని ముస్లిం సమాజానికి మరిన్ని మెరుగైన సేవలు అందిస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మదర్సా కమిటీ సభ్యులు పట్టణ ప్రముఖులుషేక్ నజీర్, మహమూద్ (మాము), మొహమ్మద్, షౌకత్ ఖాసిం మునీర్ ఖాన్, బాబ్జి, షేక్ ఇస్మాయిల్ షేక్ జానీ, జహీర్ ,నజీమ్ జానీ, అబ్దుల్ రెహమాన్ వెల్డింగ్, మహమ్మద్ జిలాని పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

ప్రజాశక్తి తెనాలి

పట్టణంలో శనివారం విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ డి ఇ బి అశోక్ కుమార్ తెలిపారు. సుల్తానాబాద్, వడ్డెర కాలనీ, ఆలపాటి నగర్, సరళ నగర్, సుందరయ్య కాలనీ, దుండిపాలెం రోడ్డు, ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రాంతాలలో పై తెలిపిన సమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు గమనించి సహకరించాల్సిందిగా కోరారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - పెదనందిపాడు

రోటరీ క్లబ్ పెదనందిపాడు వారి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సౌజన్యంతో ఈనెల 22 వ తారీఖు శనివారం అశోక హైస్కూల్ పెదనందిపాడు నందు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు రోటరీ అధ్యక్షులు చిన్నం శ్రీనివాసరావు, కార్యదర్శి పోపూరి నాగేశ్వరరావు, కోశాధికారి కోడూరి నాగేశ్వరరావు లు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు వైద్య శిబిరం జరుగుతుందని తెలియజేశారు. శిబిరానికి వచ్చే వారు రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్సు తెచ్చుకోవాలని తెలియజేశారు.

పంచగవ్య తయారీ కేంద్రం సందర్శన

ప్రజాశక్తి- తాడేపల్లి

రాజధాని లో భాగమైన పెనుమాక గ్రామం లో సురేంద్ర రెడ్డి నిర్వహిస్తున్న పంచగవ్య తయారీ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మిషన్ వైస్-ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి , ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు నాగేశ్వరరాజు, శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయంకు ప్రోత్సాహం అందిస్తుంది అని చెప్పారు. సేంద్రియ ఎరువుల వాడకం రైతుకు లాభదాయకం, ప్రజలకు క్షేమదాయకం అని చెప్పారు. రసాయన ఎరువుల వాడకం వలన ఆహారపంటలు కూడ కలుషితం అయ్యి ప్రజల ఆరోగ్యం కూడ పాడవుతుంది అని వెల్లడించారు. పంచగవ్య వాడకం వలన ఆహారపంటలు కూడ కలుషితం కాకుండా ప్రకృతి సహజసిద్దంగా లభ్యమవుతాయి అని తెలిపారు. ప్రజల ఆరోగ్యం కూడ బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు గుంటూరు జిల్లా అధ్యక్షులు కల్లం రాజశేఖర్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు శివ సాంబిరెడ్డి, పెనుమాకసొసైటీ అధ్యక్షులు కల్లం శివ గోవింద రెడ్డి, బొబ్బ రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి తెనాలి

రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని వ్యక్తి మతి చెందిన ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం దుగ్గిరాల-%పెదవడ్లపూడి స్టేషన్ల మధ్య పట్టాల వెంబడి మతదేహం ఉందన్న సమాచారంతో తెనాలి జీఆర్పీ పోలీసులు ఘటనాస్థలాన్ని శనివారం పరిశీలించారు. సుమారు 50 నుండి 60 ఏళ్ల మధ్య వయసున్న వ్యక్తి మతి చెంది పట్టాల వెంబడి పడి ఉన్నాడు. మతుడు నల్ల చొక్కా, కాషాయ రంగు పై పంచె, లుంగీ ధరించి ఉన్నాడు. మతదేహాన్ని తెనాలి వైద్యశాల మార్చురీకి తరలించారు. ఇన్‌చార్జి ఎస్ఐ రమేష్‌బాబు దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు 9440627554 నంబరులో సంప్రదించాలన్నారు.

60 అడుగుల రోడ్డు విస్తరణ ఆపాలి

సిఆర్‌డిఎ కమిషనర్‌కు చిరువ్యాపారులు, నివాసితుల వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

తెనాలి రోడ్డు విస్తరణతో జీవనోపాధి కోల్పోయి, పూర్తిగా నిరాశ్రయులయ్యే పరిస్థితులు నెలకొనడంతో, శుక్రవారం తెనాలి రోడ్డు నివాసితులు, చేనేత వ్యాపారులు, కార్మికులు, చిరు వ్యాపారస్తులు, అద్దెదారులు ఏపీ సి ఆర్ డి ఏ కమిషనర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. తెనాలి రోడ్డు ప్రజలు జీవనోపాధి కోల్పోకుండా, నిరాశ్రయులు కాకుండా రక్షించాలని, 60 అడుగుల రోడ్డు విస్తరణను ఆపాలని, ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా తీసుకువచ్చిన గెజిట్ ను రద్దు చేయాలని, 200 సంవత్సరాల చరిత్ర కలిగిన ఖబరస్తాన్ ను కాపాడాలని కోరారు. ఈ సందర్భంగాతెనాలి రోడ్డు బాధితులు మీడియాతో మాట్లాడుతూ మేము అభివృద్ధికి వ్యతిరేకం కాదని, కానీ మమ్మల్ని సంప్రదించకుండా, ప్రజాభిప్రాయం సేకరించకుండా గెజెట్ తీసుకురావడం తీవ్రమైన అన్యాయమని, ఇది ప్రజావ్యతిరేక నిర్ణయమని, కాబట్టి గెజెట్‌ను రద్దు చెయ్యాలని కోరారు. తెనాలి రోడ్డును 60 అడుగులుగా విస్తరణ చేస్తే వందలాది కుటుంబాలు రోడ్డున పడతాయని, చేనేత పరిశ్రమ, చిరు వ్యాపారాలకు అనుబంధంగా పనిచేసే కార్మికులు ఉపాధి కోల్పోతారని, అనేక మలుపులతో కూడిన తెనాలి రోడ్డు 60 అడుగుల విస్తరణకు అనుకూలం కాదని, కాబట్టి జాతీయ రహదారిని నేరుగా కలిపే ప్రత్యామ్నాయ మార్గాలను అభివృద్ధి చెయ్యాలని కోరారు.

మద్యం కేసులో ఏడుగురి బైండోవర్

ప్రజాశక్తి-ఈపూరు

అక్రమంగా మద్యం కలిగిన ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ డి వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సరికొండపాలెం, వెల్లటూరు, మేళ్ల వాగు, గండి గనుములపై తండా, లింగంగుంట్ల తండాకు చెందిన వ్యక్తులను బొల్లాపల్లి తహశీల్దార్ ముందు బైండోవర్ చేశామన్నారు. అనంతరం వెల్లటూరులోని గణేష్ వైన్స్, బొల్లపల్లిలోని పరమేశ్వరి వైన్స్, రేమిడి చర్ల గ్రామంలోని వెంకటేశ్వర వైన్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించినట్లు తెలిపారు.



శుభాకాంక్షలు చెబుతున్న పీఈపిఎల్ అధినేతలు

పితాళ్ల మస్తాన్‌రావు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రముఖ పారిశ్రామికవేత్త పితాళ్ళ మస్తాన్ రావు జన్మదిన వేడుకలు శుక్రవారం సాయంత్రం పిఈపిఎల్ కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో పీఈపిఎల్ అధినేతలు పితాళ్ళ శ్రీనివాసరావు, పితాళ్ళ వెంకట కరణ్ తేజ, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు, టిడిపి నాయకులు రంగశెట్టి నరేంద్ర, సిహెచ్ వెంకటేష్ యాదవ్, జొన్నాదుల శంకర్రావు, శివాలయం ట్రస్ట్ బోర్డు సభ్యులు టి. మురళి, పి ఈ పి ఎల్ సిబ్బంది యు రాజశేఖర్, దామర్ల తారకనాథ్, టి శ్యాం కుమార్, కటారి శ్రీనివాసరావు, ఎన్ తిలక్ దత్తు, పాల్గొన్నారు. అనంతరం మంగళగిరి పట్టణంలోని పాత మంగళగిరి శ్రీ క్రిష్ణ చైతన్య వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం, పిఇపిఎల్ కార్యాలయంలో మస్తాన్‌రావు అభిమానులు రక్తదానం చేశారు.

ఫార్మసీలో ఉపాధి అవకాశాలు మెండు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఫార్మా కళాశాల ఆధ్వర్యంలో జరుగుతున్న జాతీయ ఫార్మ దినోత్సవ ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ జి సింహాచలం, మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్ అసోసియేట్ డీన్ డాక్టర్ సి.మాధవరావు హాజరయ్యారు. ఆచార్య జి సింహాచలం మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఫార్మసీ రంగంలో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రపంచవ్యాప్తంగా ఫార్మసీ సేవలు ఎంతో అవసరం అని కొనియాడారు. మంగళగిరి ఐఎమ్స్ అసోసియేట్ డీన్ సి.మాధవరావు మాట్లాడుతూ వైద్యరంగంలో ఫార్మసీ రంగంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె తేజోమూర్తి, డాక్టర్ షేక్ మస్తానమ్మ, కళాశాల అధ్యాపకులు ఆచార్య డి జ్యోతిర్మయి, డాక్టర్ యు.అన్నపూర్ణ, డాక్టర్ కే సుజనా, పావని, దివ్య భార్గవి, లక్ష్మీ మౌనిక, రేణుక ఇతర అధ్యాపకులు, కళాశాల సిబ్బంది ఈ రజిత, కృష్ణవేణి, ఉష విద్యార్థులు పాల్గొన్నారు.

దొంగల ముఠా అరెస్టు

ప్రజాశక్తి - నరసరావుపేట

పట్టణంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తుల దొంగల ముఠాను నరసరావుపేట పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేశారు. పల్నాడు ఎస్‌పి కార్యాలయంలో శుక్రవారం ఎస్‌పి కృష్ణారావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఎస్.పి మాట్లాడుతూ వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో తాళాలు వేసిన ఇండ్లు లక్ష్యంగా చేసుకుని రాత్రి వేళల్లో నేరాలకు పాల్పడుతున్నారని తెలిపారు. నిందితుల వద్ద నుంచి రూ .80 లక్షల విలువైన 610 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. నరసరావుపేట పట్టణంలో వాహనాలు తనిఖీలో భాగంగా అనుమానాస్పదంగా తిరుగుతున్న వారిని అదుపులో తీసుకొని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. పల్నాడు జిల్లాలో నేరాల నియంత్రణకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసి ప్రశాంత పల్నాడు జిల్లా సాధనకు పోలీసు శాఖ కషి చేస్తుందని ఎస్.పి పేర్కొన్నారు. నేరాలకు ఉపయోగించిన బైక్, చోరీ సొత్తుతో కొలుగోలు చేసిన ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దర్యాప్తులో కీలకంగా వ్యవహరించిన పట్టణ ఇంచార్జ్ డియస్పి యం. హనుమంతరావు, పర్యవేక్షణ చేసిన ఒకటవ పట్టణ సిఐ. ఎస్.కె.టి. ఫిరోజ్, ఎస్సై.పి. వంశీ కృష్ణ, ఏఎస్సై. యం.శ్రీనివాసరావును, క్లూస్ టీం సిబ్బందిని ఎస్పీ అభినందించారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ కృష్ణారావు



వడ్లమూడిని సందర్శించిన పంచాయతీ అధికారి సాయికుమార్

వడ్లమూడిలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని వడ్లమూడి గ్రామాన్ని శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్ సందర్శించారు. గ్రామంలోని పారిశుధ్యాన్ని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం నిర్వహణను తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ గ్రామంలో మురుగు కాలువలను పర్యవేక్షించి అవసరమైన చోట ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాల న్నారు. తడి చెత్త నుండి వానపాములు ఎరువు ఉత్పత్తిని పెంచాలని, ప్రతి వారం పొడి చెత్త అమ్మకాలు జరిపి రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో ఎం.రవిశంకర్, పంచాయతీ కార్యదర్శి జి సుభాష్ చంద్రబోస్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నలుగురు జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

పక్కా సమాచారంతో పేకాట స్థావరంపై దాడి చేసి నలుగురు పేకాట రాయుళ్ళను అరెస్టు చేసినట్లు ఎస్ఐ పి.అనిల్‌కుమార్ తెలి పారు. మాదల గ్రామంలో నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని తెలియడంతో అక్కడకు వెళ్లి వారిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 1800లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఎరువులు అధిక ధరకు విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఎరువులు అధిక ధరతో విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడిఏ మోహన్ రావు అన్నారు. శుక్రవారం ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్‌లో ప్రత్తిపాడు, పెద నందిపాడు,వట్టిచెరుకూరు మండల ఫర్టిలైజర్ డీలర్స్ సమావేశం నిర్వహించారు. ఏడిఏ మోహన్ రావు మాట్లాడుతూ యూరియా, డిఏపితో రైతులకు వేరే ప్రొడక్ట్స్ జత పరిచి ఇచ్చినట్లు రైతులు చెబుతున్నారనీ అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయాధికారులు సుగుణ బేగం, సునీత, ఐ.సుబ్రమణ్యం పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

కొరిటెపాడు బ్రాంచి (03141),
హరి హర మహల్ ఎదురుగా, కొరిటెపాడు, గుంటూరు-522007,
ఫోన్:0863-2251683, 9324988341
Mail:ubin0803146@unionbankofindia.bank

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) సదుపాయము క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **కొరిటెపాడు** బ్రాంచికు తనఖా/ఛార్జ్ చేయబడిన, దిగువ వివరించబడిన స్థిరాస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. దిగువ స్థిరాస్తులను ఈ-వేలం అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఈ-వేలం అమ్మకం ద్వారా **ది.11-12-2025**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.

ఈ వేలం తేది మరియు సమయం : 11-12-2025, మ॥ 12.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/ హామీదారు(లు): 1. శ్రీమతి కలింథా జీవికా రాణి, భర్త: నామ రాజ కుమార్, చిరునామా: ఫ్లాట్ నెం. 502, నాల్గవ అంతస్తు, వసుంధర హైట్స్, విజయ దుర్గా నగర్, హోసన్నా మందిర్ పక్కన, గోరంట్ల, గుంటూరు-522034.

బకాయి మొత్తం: ది.31.10.2025 నాటికి రూ. 38,82,034.38 (అక్షరాలా ముప్పై ఎనిమిది లక్షల ఎనభై రెండు వేల ముప్పై నాలుగు రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) అదనపు వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఏ: గుంటూరు జిల్లా, గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు కొరిటెపాడు సబ్-జిల్లా, గోరంట్ల గ్రామ పంచాయతీ ఏరియా, ప్రస్తుతం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గోరంట్ల గ్రామం, డి.నెం. 488లో గల విస్తీర్ణం ఎకరా 6.92 సెంట్ల స్థలంలో వి.జి.టి.ఎం. యు.డి.ఎ, గుంటూరు క్రింద ఎల్.పి. నెం. 9/2006/జి.ఎన్.టి యొక్క ప్లాట్ నెం.లు 309 మరియు 310 ప్రకారం ప్లాట్లుగా విభజించబడిన ఎకరా 2.41 సెంట్ల విస్తీర్ణంలో ఉన్న 418 చదరపు గజాల స్థలంలో "వసుంధర హైట్స్" పేరుతో నిర్మించిన అపార్ట్‌మెంట్ బహుళ అంతస్తుల భవనం యొక్క **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 308, **పడమర:** ప్లాట్ నెం. 311, **ఉత్తరం:** ప్లాట్ నెం. 313 & 314, **దక్షిణం:** 40 అడుగుల వెడల్పు గల రోడ్డు. ఈ హద్దుల లోపల 418 చదరపు గజాలు లేదా 349.48 చదరపు మీటర్ల స్థలంలో బహుళ అంతస్తుల "వసుంధర హైట్స్" అపార్ట్‌మెంట్ భవనం నిర్మించబడింది.

షెడ్యూల్-బి: గుంటూరు, గోరంట్ల, హోసన్నా మందిరం పక్కన, విజయ దుర్గా నగర్‌లో పైన పేర్కొన్న ఎ-షెడ్యూల్ ఆస్తిలో మొత్తం 418 చదరపు గజాల స్థలంలో అవిభక్త మరియు అనిశ్చితపు మరియు అవిభాజ్యపు వాటా విస్తీర్ణం 412 చదరపు గజాలు లేదా 34.44 చదరపు మీటర్ల స్థలం లో "వసుంధర హైట్స్" పేరు మరియు శైలిలో నిర్మించిన అపార్ట్‌మెంట్‌లో నాల్గవ అంతస్తులో గల ఒక డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్, ఫ్లాట్ నెం. 502 యొక్క **హద్దులు: తూర్పు:** ఖాళీ స్థలం, **దక్షిణం:** ఖాళీ స్థలం, **పడమర:** లిఫ్ట్, కామన్ కారిడార్ మరియు మెట్ల మార్గం, **ఉత్తరం:** ఖాళీ స్థలం. ఈ హద్దుల లోపల 1185 చ.అ.ల విస్తీర్ణంలో (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో సహా) "వసుంధర హైట్స్" అపార్ట్‌మెంట్‌లో నాల్గవ అంతస్తులో ఉన్న ఒక డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ నెం. 502 మరియు అన్ని సౌకర్యాలు, దాని ఉమ్మడి మరియు సంయుక్త హక్కులు మరియు సౌలభ్యాలతో సహా.

రిజర్వు ధర (రూ.) : రూ. 36,27,000/-, ధరావత్తు ధర : రిజర్వు ధర పై 10%, బిడ్ పెంపుదల మొత్తం : రూ. 40,000/-

విక్రయం గురించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి **www.unionbankofindia.co.in / https://baanknet.com** లో అందించిన లింక్‌ను సందర్శించండి.

తేది: 20.11.2025 — **అధీకృత అధికారి**
ప్రదేశము: గుంటూరు — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, పాతరెడ్డిపాలెం డోర్. నెం.3-280ఎ, కాపురస్తులు ముసలా శివకుమార్ గారి కుమారుడు ముసలా నాగేశ్వరరావు గారి సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా క్లయింటు చేబ్రోలు మండలం, పాతరెడ్డిపాలెం డి.నెం. 427/1రు య.2-08ట్లు. డి.నెం. 427/2రు య. 1-98ట్లు, వెరశి ఏకఖండముగా యున్న య.4-06 అందలి చ.గ॥లు 230లకు సరియగు చ.మీ193.2ర్లు డాబా ఇంటి యొక్క ఒరిజినల్ లింకు దస్తావేజు చేబ్రోలు రిజిస్ట్రార్ డాక్యుమెంట్ నెం. 943/1963. ది.17-10-2025వ తేదిన ఫోటోస్టాట్ కాపీలు పొందుటకు తీసుకెళ్ళు క్రమంలో చేబ్రోలు బస్‌స్టాండ్ సెంటర్ వద్ద పొగొట్టుకోవడమైనది. సదరు దస్తావేజును ఎంత వెదికినను దొరికియుండలేదు. సదరు ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ దొరికిన వారు మాకు గాని చేబ్రోలు పోలీస్టేషన్ వారికి కానీ సరెండర్ చేయగలరు. వాటిని ఉపయోగించి ఎవరైనా ఏవిధమైన లావాదేవీలు జరిపినను అవి చెల్లవు. సదరు లావాదేవీలకు నా క్లయింటుకు ఏవిధమైన సంబంధము లేదు. అట్లు లావాదేవీలు జరిపిన వారు నా క్లయింట్ తీసుకొను సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యుల గుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రుద్రపాటి రత్నపాల్, అడ్వకేట్, నోటరీ
సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు దగ్గర,
లంకావారి వీధి, కొత్తపేట,
తెనాలి, సెల్ నెం.9346368595

నోటీసు

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం. 391/2025

బిట్వీన్ :
Tavva Suman Kumar S/o Rama Krishna, Chebrolu Village ..... వాది
ఎదిరి
Mudraboyina Sukanya .... ప్రతివాది

To,
Mudraboyina Sukanya, W/o Raja Sekhar, age 42 years, Door No. 1-27-39, 2nd Floor, T.V. Rao Residency, Iskan Temple Street, Nazerpet, Tenali, Guntur District.

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను సమన్లు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 10-12-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదాతేది : 10-12-2025

DULLA GOPINATH,
VIJAYA DURGA OGURI,
వాది తరఫు అడ్వకేట్స్,
తెనాలి. సెల్ : **6281431269**

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE-CUM-CHIEF JUDICIAL MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: KUKATPALLY
O.S.No: 124 of 2024

Between:
1. Ramineni Bhavani Shankar, S/o. R. Parameshwar Rao, Age: 63 years, Occ: Business,
2. Ramineni Lohith Chowdary, S/o. Ramineni Bhavani Shankar, Age:27 years, Occ: Private Employee,
3. R. Raja Sree Chowdary, D/o. Ramineni Bhavani Shankar, Age:25 years, Occ: Business,

All are R/o Plot No: 1, H.No.12-5-104/1B, SP Nagar, Moosapet, Balanagar Mandal, Medchal -Malkajgiri District.
...Plaintiffs

AND

1. The Tahsildar, Balanagar Mandal, Medchal-Malkajgiri District.
2. All Concerned
3. The Tahsildar, Tadikonda Mandal, Guntur District.

... Defendants

To,
The Tahsildar,
Tadikonda Mandal, Guntur District.
(Defendant no.3)

Whereas the above-named plaintiffs instituted a Suit for Declaration to declare them as Legal heirs of Late Smt. Ramineni Pushpalatha W/o. Sri. Ramineni Bhavani, Shankar who died on 21.01.2019, leaving behind the plaintiffs herein as her legal heirs and to succeed to her estate, the same is posted to **13-12-2025** at **10-30** A.M for your appearance. Therefore, you are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise, the matter will be heard on your absence.

(By Order of the Hon'ble Court)

V. RAMESH KUMAR
Advocate
#H.No. 18-7-739/30/1/C,
Advocate Jnana Bharathi Model High School, Gowlipura, Behind Gandhi Statue,
Hyderabad – 500 053.
Cell Nos. :9440424370/9848724370

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE-CUM-CHIEF JUDICIAL MAGISTRATE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: KUKATPALLY
I.A. No: 285 of 2025
IN
O.S.No: 124 of 2024

Between:
1. Ramineni Bhavani Shankar, S/o. R. Parameshwar Rao, Age: 63 years, Occ: Business,
2. Ramineni Lohith Chowdary, S/o. Ramineni Bhavani Shankar, Age:27 years, Occ: Private Employee,
3. R. Raja Sree Chowdary, D/o. Ramineni Bhavani Shankar, Age:25 years, Occ: Business, All are R/o Plot No: 1, H.No.12-5-104/1B, SP Nagar, Moosapet, Balanagar Mandal, Medchal -Malkajgiri District.

...Petitioners/Plaintiffs

AND

1. The Tahsildar, Balanagar Mandal, Medchal-Malkajgiri District.
2. All Concerned
3. The Tahsildar, Tadikonda Mandal, Guntur District..

...Respondents/Defendants

To,
The Tahsildar,
Tadikonda Mandal,Guntur District.
.... Respondent/Defendant no.3

Whereas the above-named plaintiffs instituted a Suit for Declaration to declare them as Legal heirs of Late Smt. Ramineni Pushpalatha W/o. Sri. Ramineni Bhavani Shankar who died on 21.01.2019, leaving behind the plaintiffs herein as her legal heirs and to succeed to her estate, the same is posted to **13-12-2025** at **10-30** A.M for your appearance. Therefore, you are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise, the matter will be heard on your absence.

(By Order of the Hon'ble Court)

Dt: 21.11.2025
Hyderabad

V. RAMESH KUMAR
Advocate
#H.No. 18-7-739/30/1/C,
Advocate Jnana Bharathi Model High School, Gowlipura, Behind Gandhi Statue,
Hyderabad – 500 053.
Cell Nos. :9440424370/9848724370

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

ఆర్.ఓ.సి నెం: 2878/2025/ఇ1 — **ది.20-11-2025**
నిట్. నెం:51/జీ.టి.ఓ/2025-26

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ - సాధారణ నిధుల క్రింద ఈ దిగువ ఉదహరించిన పనులకుగాను ఇ- ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండరు పిలువబడినది.

మొత్తము పనులు : 25 — అంచనా వ్యయము : రూ.179,58 లక్షలు

పని నెం : 01 నుండి 25 వరకు:

1. టెండరు షెడ్యూల్ డౌన్ లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభ తేది : ది.22.11.2025 ఉదయము గం.11-00 ని ల నుండి
2. టెండరు షెడ్యూల్ డౌన్ లోడ్ కొరకు నిర్ణయించిన చివరి తేది : ది.06.12.2025 ఉదయము గం.11-00 ని ల వరకు
3. ప్రైస్ బిడ్ తెరుచు తేదీ : ది.06.12.2025 మధ్యాహ్నము గం.02.00ని లకు

మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్మెంట్ వెబ్‌సైట్ **http://www.apeprocurement.gov.in** చూడగలరు.

సం/- కమీషనర్,
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

చందవరంలో పిచ్చికుక్క స్వైరవిహారం

ఐదుగురిపై దాడి - క్షతగాత్రుల్లో ఇద్దరు చిన్నారులు

ప్రజాశక్తి - నాదెండ్ల



మండలంలోని చందవరంలో శుక్రవారం పిచ్చికుక్క దాడిలో ఐదుగురు గాయపడ్డారు. వీరిలో ఇద్దరు చిన్నారులున్నారు. గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉన్నప్పటికీ పంచాయితీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికుల నుండి విమర్శలు వస్తున్నాయి. గ్రామంలో ఓ గృహ నిర్మాణ పనుల నిమిత్తం తెనాలి నుండి వచ్చిన సురేష్ అనే యువకుడ్ని, ఇంటి ముందు ఆడుకుంటున్న రెండేళ్ల చిన్నారిని, రోడ్లపై వెళ్లే వాహనదార్లను కుక్క కరవడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. చందవరం గ్రామం మీదగా తూబాడు, నాదెండ్ల, చిరుమామిళ్ల, లింగారావుపాలెం, సౌలస గ్రామాలకు వాహనాలపై వెళ్తూ ఉంటారని, వీరితోపాటు తమనూ కుక్కలు బెంబేలెత్తిస్తున్నాయని స్థానికులు ఆందోళన వెలిబుచ్చారు.



త్రికోటేశ్వరుని హుండీ ఆదాయం రూ 2.19 కోట్లు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం కోటప్పకొండలోని త్రికోటేశ్వర స్వామి దేవాలయ హుండీ లెక్కింపును శుక్రవారం చేపట్టారు. సహాయ కమిషనర్, ఆలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ పర్యవేక్షించారు. కార్తీక మాసంలో ఆలయానికి వచ్చిన ఆదాయం మొత్తం రూ.2 కోట్ల 18 లక్షల 76 వేల 388 అని, అభిషేకాల ద్వారా రూ.17 లక్షల 55 వేల 500 అని, శీఘ్ర దర్శనాలపై రూ.19 లక్షల 46 వేల 200, ప్రత్యేక దర్శనాలపై రూ.10 లక్షల 73 వేల 600, విఐపి దర్శనాలపై రూ.10,800, కార్తీక మాస పరోక్ష పథకములపై రూ.44 లక్షల 78 వేలు, ప్రసాదములపై రూ.43 లక్షల 30 వేల 5, హుండీలపై రూ.57 లక్షల 35 వేలు, ఇతర ఆదాయములపై రూ.5 లక్షల 92 వేల 756, అన్నదానానికి విరాళాలు రూ.19 లక్షల 34 వేల 369, ఇతర విరాళాలపై రూ20,232 వచ్చినట్లు అధికారులు వివరించారు. 10 ఆస్టేలియా డాలర్స్, 10 సింగపూర్ డాలర్స్, 1 అమెరికా డాలర్, 28 గ్రాముల బంగారం, 115 గ్రాముల వెండి ఆభరణాలు కానుకలుగా వచ్చినట్లు తెలిపారు.

అనధికార భవనాలను రెగ్యులరైజ్ చేసుకునేందుకు బిపిఎస్

మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మునిసిపాలిటీ పరిధిలో అనధికారంగా నిర్మించిన భవనాలను రెగ్యులరైజ్ చేసుకునేందుకు బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ ద్వారా అవకాశం కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది ఆగస్టులోపు నిర్మించిన భవనాలు మాత్రమే అపరాధ రుసుం చెల్లించి రెగ్యులరైజ్ చేసుకొనవచ్చని పేర్కొన్నారు. రెగ్యులరైజ్ చేసుకునేందుకు జీవో జారీ చేసిన తేది నుండి 120 రోజుల లోపు అర్జీ దాఖలు చేయాలని, నివాస భవనాలకు 18 మీటర్లు, వాణిజ్య భవనాలు 15 మీటర్లు దాటితే ఫైర్ ఎన్ఒసి తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబర్ నుండి నిర్మించిన భవనాలు రెగ్యులరైజ్ చేసుకొనుటకు వీలు లేదనని, అట్టి భవనాలు తప్పుడు సమాచారముతో అర్జీ సమర్పిస్తే లైసెన్డ్ ఇంజినీర్ లైసెన్స్‌ను రద్దు చేస్తామని హెచ్చరించారు.



అంగన్వాడీ కేంద్రాలకు కిట్‌లను అందిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, సిడిపిఒ

నాదెండ్లలో జెండర్ రిసోర్స్ కేంద్రం ప్రారంభం

కుటుంబ, న్యాయపరమైన సమస్యలను పరిష్కారానికి, ఇతర అవసరాల్లో ప్రజలకు సహకరించేందుకు ఏర్పాటు

ప్రజాశక్తి - నాదెండ్ల

మండల కేంద్రమైన నాదెండ్లలో మెప్మా, డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో శుభోదయం నాదెండ్ల మండల సమాఖ్య నిర్వహణలో నడిచే జెండర్ రిసోర్స్ కేంద్రాన్ని (ఫ్యామిలీ కౌన్సిలింగ్ కేంద్రం) ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం ప్రారంభించారు. నియోజకవర్గ పరిధిలోని స్వయం సహాయక సంఘాల మహిళలు, సంఘాలలో లేని మహిళలు ఎదుర్కొనే కుటుంబ, న్యాయపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఈ కేంద్రం పనిచేస్తుందని డిఆర్‌డిఎ పీడీ ఝాన్సీరాణి వివరించారు. మహిళల భద్రత పట్ల అత్యవసర స్పందన, రక్షణ, తక్షణ చర్యలు, వైద్యం సదుపాయం, చికిత్సలు, పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వీలుగా సలహాలు, న్యాయ సహాయం, మహిళలు మానసిక ఆందోళనలకు గురైన సందర్భాల్లో చేయూత, సామాజిక భద్రత వంటి తదితర అంశాల్లో ఈ కేంద్రం మహిళలకు బాసటగా నిలుస్తుందని వివరించారు. జిల్లాకు కేటాయించిన 6 కేంద్రాల్లో చిలకలూరిపేట నియోజకవర్గంలో ఒకటి ఏర్పాటైనట్లు చెప్పారు. ఈ సందర్భంగా నాదెండ్ల బ్యాంక్ ఆఫ్ బరోడా ద్వారా డ్వాక్రా మహిళలకు మంజూరైన రూ.87 లక్షల రుణ చెక్కును ఎమ్మెల్యే అందించారు. అంగన్వాడీ కేంద్రాలకు ప్రీ స్కూల్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త టి.రాజారమేష్, బ్యాంక్ మేనేజర్ విశ్వనాథం, సిడిపిఒ శాంతకుమారి, పల్నాడు జిల్లా సమాఖ్య అధ్యక్షులు రజనీ కుమారి, పింఛన్ల విభాగం డిపిఎం మల్లీశ్వరి, ఎపిఎం రమేష్ బాబు, తహాశీల్దార్ కుటుంబరావు, ఎంపీడీవో స్వరూపరాణి, సీసీలు హేమలత, సుధ, టిడిపి నాయకులు ఎన్.సదాశివరావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ కరిముల్లా, నాదెండ్ల సొసైటీ అధ్యక్షులు నల్లమోతు హరిబాబు, ఎన్.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పాఠశాలలలకు కుళ్లిన గుడ్లు సరఫరా!

ప్రజాశక్తి - అమరావతి



మండల పరిధిలో పలు ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజనం కింద అందించేందుకు ఇచ్చే కోడిగుడ్లనున కుళ్లిన వాటిని, చిన్న గుడ్లను సరఫరా చేశారు. ఓ పాఠశాలకు ఇటీవల సరఫరా అయిన గుడ్లలో పగిలి మురుగు వాసన వస్తున్న వాటిని పక్కన పెట్టి మిగతా వాటిని ఉడకబెట్టగా వాటిల్లోనూ పురుగులు కనిపించాయి. ఇది గమనించిన ఉపాధ్యాయులు వాటిని పిల్లలకు ఇవ్వకుండా నిలిపేయించారు. మండలంలోని ఇతర గ్రామాల్లోని పాఠశాలలకూ చిన్నగుడ్లనే సరఫరా చేసినట్లు చెబుతున్నారు.



సిఐటియు జాతీయ మహాసభ జయప్రదం కోసం ప్రచారం

ప్రజాశక్తి - సత్తెనపల్లి

విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు ఆల్ ఇండియా మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు పల్నాడు జిల్లా నాయకులు ఎం.హరిపోతురాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు పట్టణంలోని ప్రధాన కార్మికుల అడ్డాల వద్ద శుక్రవారం కరపత్రాలు పంపిణీ ద్వారా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా హరిపోతురాజు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు దోచిపెడుతూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, కార్మికుల పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్‌లను తెచ్చిందని, మతాలను రెచ్చగొడులూ ప్రజల్లో చీలికలు తెస్తోందని విమర్శించారు. వీటికి వ్యతిరేకంగా సిఐటియు పోరాడుతోందన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనాలు, లేవని పిఎఫ్ ఇఎస్ఐ, బోనస్ అమలు కావడం లేదని, స్కీం వర్కర్లకు జీతాలు పెంచలేదని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పథకాలు అమలు చేయాలన్నారు. ఈ అంశాలన్నింటిపై చర్చించి పోరాట కార్యాచరణ కోసం నిర్వహించే సిఐటియు జాతీయ మహాసభ జయప్రదానికి అన్ని రంగాల కార్మికులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జె.రాజ్ కుమార్, మస్తాన్‌వలి పాల్గొన్నారు.



పండ్ల తోటలను పరిశీలించిన కేంద్ర బృందం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాలో సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకంలో కొత్తగా నాటిన పండ్ల తోటలను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన సభ్యులు శుక్రవారం పరిశీలించారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఐ.వెంకట్రావు ఆధ్వర్యంలో కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి కె.మనోజ్, బృంద సభ్యులు రాజీవ్ కుమార్, భార్గవ్, ఏపీఎస్వి.జమదగ్ని తదితరులు తోటలను పరిశీలించారు. వినుకొండ మండలం అందుగులపాడులో రైతు అన్నసాని చిన్న వెంకట నరసయ్య సాగు చేస్తున్న బత్తాయి తోటను పరిశీలించి, రైతుకు అందజేసిన రాయితీ వివరాలను తెలియజేశారు. గుండ్లపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, (కూరగాయలు సుగంధ ద్రవ్యాలు) భవనాలను పరిశీలించారు.



ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి - వినుకొండ, పల్నాడు జిల్లా

ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు శుక్రవారం స్థానిక తన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ ప్రజల నుండి పలు వినతులు వచ్చాయి. వినుకొండ పట్టణంతోపాటు గ్రామాల్లో సిసి రోడ్లు, విద్యుత్తు డ్రెయిన్లు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి అర్జీలు రాగా సంబంధిత అధికారులతో జీవీ ఆంజనేయులు మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి ఆదేశించారు. నరసరావుపేటలోని టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో అర్జీలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు స్వీకరించారు. కొన్ని అంశాలపై అప్పటికప్పుడు అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించి పరిష్కారానికి ఆదేశించారు.



వ్యాసరచనలో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గ్రంథాలయం వారోత్సవాల్లో భాగంగా 18, 19 తేదీల్లో నరసరావుపేట శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, రంగోలి పోటీల్లో కృష్ణవేణి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు మొదటి మూడు స్థానాల్లో నిలిచారని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. వ్యాసరచనలో కె.అశ్విని, పి.శిరీష, ఎస్.మాలిక మొదటి మూడు స్థానాల్లో నిలవగా, రంగోలిలో టి.అనూష, ఇ.శ్రీలక్ష్మి, వై.పావని మొదటి మూడు స్థానాలను దక్కించుకున్నట్లు చెప్పారు. కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు చెందిన మాగం దివ్యశ్రీ (కంప్యూటర్ బి.కామ్) మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి డిగ్రీతో పాటు కంపెనీ సెక్రటరీ ఆఫ్ ఇండియా టెస్ట్ లో మంచి ర్యాంకు సాధించి క్వాలిఫై అయిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, క్యాంపస్ ఇన్‌ఛార్జి షేక్ సర్దార్ అభినందించారు.

మత్స్యకారుల అభ్యున్నతికి పటిష్ట కార్యాచరణ

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-తాడేపల్లి

జిల్లాలో మత్స్య సంపదను వృద్ధి చేసి మత్స్యకారుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం పటిష్ట కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తుందని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. దినోత్సవం సందర్భంగా మత్స్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సీతానగరం పడల రేవు వద్ద కృష్ణా నదిలో చేప పిల్లలను (స్టాకింగ్ ఆఫ్ ఫింగర్ లింగ్స్) వదిలారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2047 స్వర్ణాంధ్ర విజన్ యాక్షన్ ప్లాన్‌లో వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, మత్స్య రంగాల అభివృద్ధికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. అందులో భాగంగా విత్తనం నుంచి మార్కెటింగ్ వరకు, డిమాండ్ ఉన్న ఉత్పత్తులువృద్ధి చేయడానికి మత్స్యకారులకు అవసరమైన సహాయ సహకారాలు ప్రభుత్వ అందిస్తుందన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ప్రకాశం బ్యారేజ్ జలాశయంలో 23



కృష్ణానదిలో చేప పిల్లలను విడుదల చేస్తున్న కలెక్టర్

లక్షల 50 వేల చేప పిల్లలను విడుదల చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఇన్ ల్యాండ్ మత్స్యకారులు ఉన్నారని ప్రకాశం బ్యారేజీ జలాశయంతో పాటు నాలుగు మైనర్ ఇరిగేషన్ ట్యాంకులలో మత్స్య సంపదను వృద్ధి చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో ఉన్న 202 గ్రామాల మంచినీటి చెరువుల్లోను, మత్స్య సంపదను వృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం ప్రజల ఆహార విధానంలో మార్పు వచ్చిందని, ప్రోటీన్లు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకుంటున్నారని చెప్పారు. ఫిషరీస్, ఆక్వా ఉత్పత్తులకు రానున్న రోజుల్లో మంచి డిమాండ్ ఉంటుందని, నాణ్యమైన మత్స్య సంపదను సాగు చేయాలన్నారు. మత్స్యకారులందరూ ఏపీఎస్ఎడిఎలో నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకొని మత్స్యకారుల అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ జిల్లాలో ఆరు మత్స్యకారుల సహకార సంఘాలకు నూరు శాతం రాయితీతో మంజూరు చేసిన చెక్కును అందించారు. పలువురు మహిళ మత్స్యకారులు గుంటూరు వెన్‌లాక్ మార్కెట్‌లోని చేపల మార్కెట్లో కనీస సౌకర్యాలు లేక చేపల విక్రయించే దుకాణ దారులు ఇబ్బందులు పడుతున్నారని జిల్లా కలెక్టర్‌కు తెలియజేయగా, పరిశీలించి సమస్యల పరిష్కర దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి కిరణ్, జిల్లా మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు భూశంకర్, ఉపాధ్యక్షులు ఉమామహేశ్వరి, ఎంపీటీసీ శివకుమారి, ఎంపీపీ కృష్ణ, తహశీల్దార్ సీతారామయ్య, టీడీపీ నాయకులు వల్లభనేని వెంకట్రావు, రూరల్ మండల అధ్యక్షులు దాసరి కృష్ణ, మత్స్యకారులు పాల్గొన్నారు.



మంచినీటి చెరువును పరిశీలిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

తాగునీటి చెరువు పరిశీలన

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని వెనిగండ్ల గ్రామంలో మంచినీటి చెరువుని శుక్రవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వెనిగండ్ల గ్రామ ఉపసర్పంచి కొండమడుగుల వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసం నాణ్యమైన మంచినీరు అందించాలని ఉద్దేశంతో చెరువు చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి చెరువు శుభ్రపరిచి భవిష్యత్ అవసరాల దూరదృష్టితో త్రాగునీరు సమస్య రాకుండా ఉండాలని ఉద్దేశంతో చెరువు శుభ్రం చేసి రెండు మోటార్ల ద్వారా చెరువు నింపుతున్నామని అన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ పెదకాకాని మండలంలో మిగతా గ్రామాలలో చెరువులు వెనిగండ్ల చెరువుని ఆదర్శంగా తీసుకొని ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించాలని తక్షణమే చెరువులన్నీ నింపాలని వెనిగండ్ల చెరువు వద్ద శుద్ధి చేయబడిన నీరు గ్రామంలోని ప్రజలకు సరఫరా అయ్యే మెయిన్ పైపు పగిలి సంవత్సరం నుండి నీరు వఅధాగా పోతున్న పైపులు మరమ్మతులు చేయలేదని వెంటనే పైపులు మరమ్మతులు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి రాజా రమేష్, బొంతు శివారెడ్డి, కొల్లికొండ ఏడుకొండలు, షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి- తాడేపల్లి

అసంఘటిత రంగంలో పనిచేస్తున్న ముఠా కార్మికులందరికీ ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి (ముఠా కార్మిక సంఘం) వేముల దుర్గారావు కోరారు. సిఐటియు గుంటూరు జిల్లా 11వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ టీటీ యార్డులో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కె శ్రీనివాసరావు అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానం స్థానంలో, 12 గంటల పని విధానాన్ని తీసుకురావడం చాలా అన్యాయమని మండిపడ్డారు. ముఠా కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాగాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న వేముల దుర్గారావు

రానున్న రోజుల్లో కార్మికుల హక్కుల కోసం, సమస్యల సాధన కోసం, రూపకల్పన చేయడం కోసం జరుగుతున్న ఈ మహాసభల్లో ముఠా కార్మికులు పెద్ద ఎత్తునపాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, వెంకటయ్య, రాము భిక్షాలు, వెంకటరత్నం, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అవసరం



నృత్య ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

విద్యార్థులకు పాఠశాలలో చదివే భాష, సబ్జెక్టులతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అవసరమని ఆకాశవాణి విశ్రాంత డైరెక్టర్ మంజులూరి కృష్ణమూరి అన్నారు. కుంచనపల్లి అరవింద హైస్కూల్‌లో బాలానంద కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఏటా ప్రైమరీ, ప్రీ ప్రైమరీ విద్యార్థిని విద్యార్థులకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ ఐదవ తరగతి చదివే విద్యార్థులు కర్ణాటక రాష్ట్రం గురించి తెలుసుకొని, వాటికి సంబంధించిన సమాచారం సేకరించి, పాటలను, నృత్యాలను, నాటికల రూపంలో ప్రదర్శించడం చాలా అభినందించదగ్గ విషయమని ఆమె అన్నారు. కర్ణాటకలోని ప్రముఖులైన ఇన్ఫోసిస్ నారాయణమూర్తి, అంతర్జాతీయ జడ్జిగా పనిచేసిన బెనిగల్ నర్సింగ్ రౌ, శ్రావణ బెల్గుల లాంటి ప్రదేశాల గురించి, కర్ణాటక వారు మాతృభాషకు ఇచ్చే విలువ గురించి ఆమె వివరించారు. అనంతరం ఐదవ తరగతి విద్యార్థులు కర్ణాటకలోని ప్రముఖ యక్షగానాన్ని, శ్రీకృష్ణదేవరాయల నాటకాన్ని, దసరా ఉత్సవాల నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు జిల్లా మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

అన్ని వర్గాల కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే సిఐటియు గుంటూరు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని మండల కన్వీనర్ పల్లె కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం చిర్రావూరు గ్రామ సచివాలయ పారిశుద్ధ్య కార్మికులతో, ప్రజా సంఘాల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ పోరాటం ద్వారానే ఏదైనా కార్మికులు సాధించు కోగలుగుతారని అన్నారు. పాలక పక్ష ప్రభుత్వాలు కార్మికులను సంఘటితం కాకుండా విచ్ఛిన్నం చేసేందుకే కుట్రలు పన్నుతారని అన్నారు. ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ, యజమానులకు అనుకూలంగా చట్టాలు చేస్తున్నారని కృష్ణ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి వేసిందని అన్నారు. ఈ లేబర్ కోడ్‌లు వలన కార్మికులు తమ హక్కులను కోల్పోవడమే కాక, పని గంటల భారం అదనమవుతుందని అన్నారు. పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని తుంగలో తొక్కుతూ రాష్ట్ర ప్రభుత్వం 13 గంటల పని విధానాన్ని తీసుకొచ్చే విధంగా జీవో చేయడం దుర్మార్గమని, సిఐటియు దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తుంది అన్నారు. ఈనెల 23, 24 తేదీలలో తాడేపల్లి పట్టణంలో జరుగు సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఎనిమిది గంటల



పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతున్న పల్లె కృష్ణ

పని విధానాన్ని కొనసాగించాలని సిఐటియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం తాడేపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు పరిమిశెట్టి శివ నాగేశ్వరరావు, బత్తుల సంసోన్ పారిశుద్ధ్య కార్మికులు మిక్కెల్, సామ్రాజ్యం, డేవిడ్ తదితర కార్మికులు పాల్గొన్నారు.



దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

353వ రోజుకు చేరిన కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

న్యాయంగా తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 353వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, షేక్ సుభాని, తుపాకుల నాగేశ్వరావు, వై.సాంబశివరావు, ఎం.గురవయ్య ప్రారంభించారు. దీక్షల్లో మహిళలు వేముల లక్ష్మి, దేరంగుల రమణమ్మ, వేము రిబ్కా, దామవరపు సువర్ణకుమారి, దర్శి సువర్ణకుమారి కూర్చున్నారు. కార్యక్రమంలో ఇమాంబి, దుర్గాభవాని, శారమ్మ, రమాదేవి,శివకుమారి, హగ్గయ్య, డి.నాగేశ్వరావు, బి.అంకయ్య, ఆశీర్వాదం, ఇస్మాయిల్, సూర్యప్రకాష్, దేవా పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న పి.జయశ్రీ

సిఆర్‌డిఎ గ్రీవెన్స్‌కు 25 అర్జీలు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు సిఆర్‌డిఎ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో అధికారులకు 25 అర్జీలు అందాయి. భూమి వ్యవహారాలకు సంబంధించి 23, సోషల్ డెవలప్ మెంట్ విభాగంకు 2 అర్జీలు వచ్చాయని గ్రీవెన్స్ రిడ్రెస్సెల్ మేనేజ్ మెంట్ (జిఆర్ఎం)నోడల్ అధికారి పి.జయశ్రీ చెప్పారు. గ్రీవెన్స్‌డేను రైతులు, అన్ని వర్గాల ప్రజలు వినియోగించుకోవాలని ఆమె కోరారు. గ్రీవెన్స్ డేలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కె.ఎస్ భాగ్యరేఖ, జి.భీమారావు, పి.పద్మావతి, జి.రవీందర్, బి.శ్రీనివాస్ నాయక్, ఎస్టేట్స్ విభాగ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే (ఎల్ఎ) ఎస్.రవీంద్రప్రసాద్, డెవలప్ మెంట్ ప్రమోషన్ విభాగ జోనల్ జాయింట్ డైరెక్టర్ సిహెచ్.మధుసూధనరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

డాక్టర్ వరుణ్ పమిడి నియామకంతో హార్ట్‌కేర్ విభాగం మరింత బలోపేతం

ప్రజాశక్తి-తాడేపల్లి

డాక్టర్ వరుణ్ పమిడి నియామకంతో హార్ట్‌కేర్ విభాగం బలోపేతం అయ్యిందని మణిపాల్ యాజమాన్యం తెలిపింది. మణిపాల్ హాస్పిటల్ విజయవాడలో డాక్టర్ వరుణ్ పమిడిని కన్సల్టెంట్ కార్డియోథొరాసిక్ సర్జన్‌గా నియమించినట్లు శుక్రవారం తెలిపారు. పెద్దల హార్ట్ సర్జరీ, మినిమమ్ ఇన్వేసివ్ & రోబోటిక్ హార్ట్ సర్జరీ, ఛెస్ట్ సర్జరీ, ఈసిఎంఓ, హార్ట్ & లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ వంటి రంగాల్లో డాక్టర్ వరుణ్‌కు అనుభవం ఉందని బృందం తెలిపింది. ఈ సందర్భంగా డాక్టర్ వరుణ్ పమిడి మాట్లాడుతూ "మణిపాల్ హాస్పిటల్ విజయవాడలో పనిచేసే అవకాశం రావడం పెద్ద గౌరవంగా భావిస్తున్నాను అని చెప్పారు. మణిపాల్ హాస్పిటల్స్ విజయవాడ డైరెక్టర్ జె.రామాంజనేయరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వరుణ్ నియమితులవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇప్పటికే పనిచేస్తున్న సీనియర్ కన్సల్టెంట్ & హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ దిలీప్ రట్టితో కలిసి డాక్టర్ వరుణ్ పనిచేయనున్నారని తెలిపారు. వీరి జోడీతో మణిపాల్ హాస్పిటల్ విజయవాడ రాష్ట్రంలోనే అత్యుత్తమ కార్డియాక్ & థొరాసిక్ కేర్ సెంటర్లలో ఒకటిగా మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆధునిక టెక్నాలజీ, నిపుణుల బృందం, పేషెంట్-ఫస్ట్ దృష్టికోణంతో మరింత శక్తివంతమైన హార్ట్ కేర్ సేవలు అందించడానికి ఇది పెద్ద అడుగు అని తెలిపారు.



విద్యార్థినులతో మాట్లాడుతున్న సభ్యులు

జాగృతి మహిళా మండలి వితరణ

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలోని కస్తూరిబా స్కూల్‌లో ఉన్న వాటర్ ప్లాంట్ మరమ్మతులు కోసం జాగృతి మహిళా మండలి సభ్యులు శుక్రవారం రూ.15వేలను ఇచ్చారు. రెండునెలలుగా వాటర్ ప్లాంట్ మరమ్మతుకు గురైందని రోటరీ క్లబ్ వారిని సంప్రదించగా వారు సదరు విషయాన్ని జాగృతి మహిళా మండలికి తెలియపరిచారు. స్పందించిన సభ్యులు నగదును కస్తూరిబా స్కూల్ యాజమాన్యానికి అందించారు. డాక్టర్ అనురాధ, కల్పనా దేవి, కనకశ్రీ, తుమ్మల రాధ, అన్నపురెడ్డి లక్ష్మి, కోనేరు కరుణ, నిమ్మగడ్డ సురేఖ, ఝాన్సీ టీచర్, శివ, కృష్ణ కుమారి, జయ, యరమల కృష్ణవేణి పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, తదితరులు

సర్దార్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా పట్టణంలో కాంస్య విగ్రహం ఏర్పాటుకు పూనుకోవడం శుభపరిణామమని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. పట్టణంలోని ఎన్‌ఆర్‌టీ కూడలిలో పటేల్ కాంస్య విగ్రహఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అక్కడే ఉన్న మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయ్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 560 సంస్థానాల విలీనంతో భారత్‌ను ప్రపంచం లోనే అతిపెద్ద దేశంగా మార్చిన ఘనత పటేల్‌కే దక్కుతుందన్నారు. అనంతరం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న తిరంగా యాత్రను కూటమి శ్రేణులతో కలిసి ప్రారంభించారు. బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, జిల్లా అధ్యక్షులు టీడీపీ ఏలూరి శశి కుమార్, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్‌యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాలరవి, బీజేపీ నాయకులు పోట్రూ పూర్ణ చంద్రరావు, మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ నిర్మూలన కోసం డిపార్టుమెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ వారి అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభి వృద్ధి సంస్థ శ్రీ కాసు బ్రహ్మానందారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నా రని కళాశాల ప్రిన్సిపాల్ జె. లక్ష్మి కుమారి తెలిపారు. ఆసక్తికల అభ్యర్థులు నేటి నుండి 27 తేదీ వరకు ఎస్‌కే బీఆర్ కళాశాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచిం చారు. వచ్చేటప్పుడు ఆధార్‌కార్డు, చదువుకున్న మార్క్సు మెమో, పాస్‌సైజు ఫొటోస్-2 జిరాక్స్ తీసుకు రావాలన్నారు. కస్టమర్ కేర్ ఎక్సక్యూటివ్ (వాయిస్, నాన్ వాయిస్) పైరెండు నెలలు శిక్షణ ఇస్తారని, 10వ తరగతి/ ఇంటర్/ డిప్లొమా/ డిగ్రీ అభ్యర్థులు అర్హులని తెలిపారు. మాచర్ల నియోజకవర్గ పరిసర ప్రాంత యువతీ యువకులు పదో తరగతి పైన చదువుకున్న 16-30 మధ్య వయసు గల నిరుద్యోగులు ఈ అవకాశం వినియోగించుకోవాలని కోరారు.



రోడ్డుపక్కన పేరుకుపోయిన చెత్త, పశు మృతకళేబరం

ఆ రోడ్డు దుర్గంధ భరితం

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

పట్టణ శివారు మాచర్ల-శ్రీశైలం రహదారి దుర్గంధ భరితంగా మారటంతో అటువైపుగా వచ్చే వాహనదారులను, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అన్ని వర్గాల ప్రజలు రోజు ఉదయాన్నే కొంత సమయాన్ని కేటాయించి చేసే వ్యాయామంలో నడక ప్రధానమైనది. రోజూ అన్ని వయస్సుల వారు మాచర్ల - శ్రీశైలం రహదారిలో వాకింగ్ చేస్తుంటారు. ఆ దారిలో కొందరు రోడ్డు ప్రక్కన జంతు మృత కళేబరాలను తీసుకువచ్చి పడేస్తున్నారు. వాటి నుంచి వచ్చే దుర్గంధం పాదచారులతో పాటు, ఆ రహదారిలో ప్రయాణించే వాహనదారులను సైతం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంది. కొద్ది రోజుల కిందటే ముఖ్య మంత్రి చంద్రబాబు మాచర్ల పర్యటనకు వచ్చి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే పరిసరాలతో పాటు వీధులూ పరిశుభ్రంగా ఉండాలని దగ్గరుండి కొన్ని పనులు చేయించి మరీ చెప్పారు. అధికారులు స్పందించి దుర్గంధానికి కారణమైన వారిపై చర్యలు తీసుకుని, సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

మల్లికార్జున స్వామికి జడ్జి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - రెంటచింతల

సత్రశాలలో కొలువైవున్న శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి దేవస్థానంలో 10వ అదనపు జిల్లా సీనియర్ జడ్జి ప్రియదర్శిని ఆ మహాదేవుని అనుగ్రహం కోసం శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం భ్రమరాంభికాదేవి అమ్మవారికి కుంకుమార్చన చేశారు. ప్రధాన ఆర్చకులు చిట్టేల శివశర్మ నేతత్వంలో జడ్జి ప్రియదర్శినికి సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. పోలిపాడ్యమిని పురస్కరించుకుని కష్ణవేణమ్మకు ప్రత్యేక పూజలు చేపట్టి పవిత్ర కష్ణానదిలో నదీమ తల్లికి హారతులిచ్చారు. ఎండోమెంట్ ఈఓ గాదె రామిరెడ్డి ఆలయ విశిష్టత జడ్జికి వివరించారు.

నేడు కలెక్టరేట్‌లో ఎస్‌సి, ఎస్‌టిల ప్రత్యేక స్పందన

జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నేడు ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్‌లో ఎస్‌సి, ఎస్‌టిల కోసం ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని కలెక్టర్ కృతిక శుక్లా వెల్లడించారు. జిల్లాలోని ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక పరిష్కార వేదిక ను వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ప్రత్యేక సమగ్ర సవరణపై సమీక్ష

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.నగేష్ బూత్ లెవల్ అధికారులు, సూపర్‌వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ నగేష్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ను ప్రణాళికబద్ధంగా చేపట్టాలనీ సూచించారు. ఓటర్ల జాబితాలను మరింత ఖచ్చితంగా పారదర్శకంగా రూపొందించేందుకు ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ముఖ్యమనీ బూత్ లెవల్ అధికారులు, సూపర్ వైజర్లకు ప్రత్యేక సమగ్ర సవరణ అంశాలపై ఈ సందర్భంగా పలు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు మ్యాపింగ్ అవగాహన శిక్షణ

ప్రజాశక్తి - రెంటచింతల

ఓటర్లజాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్)లో భాగంగా బీఎల్వోలకు అవగాహన కోసం రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం శుక్రవారంతో ముగిసినట్లు తహశీల్దార్ మేరీ కనకం చెప్పారు.2002 ఓటరు జాబితాని ప్రస్తుత జాబితాలోని ఓటర్లకు మ్యాపింగ్ చేయడంపై శిక్షణ ఇచ్చామన్నారు. శిక్షణలో వీఆర్వోలు పల్లా రామకృష్ణ, నరశింహారావు, విఘ్నేష్, లింగయ్య, పాపారావు, రేఖ, శ్రీను, మరియదాసు పాల్గొన్నారు.

గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన

ప్రజాశక్తి-ముప్పాళ్ల

విద్యార్థి దశలోనే మంచి క్రమశిక్షణను అలవర్చుకోని చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనీ ఎస్‌ఐ పి.అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని మాదల గ్రామంలోని బిసి గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులకు స్పర్శలోని గుడ్ టచ్, బ్యాడ్‌టచ్‌పై అవగాహన కల్పించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. సమాజంలో మనకు రాజ్యాంగం కలిపించిన హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సిసి రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆంజనేయులు

ఎమ్మెల్యేచే సిసిరోడ్డు ప్రారంభం

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని ప్రతి వార్డును అభివద్ధి చేస్తూ ప్రజలకు మౌలిక వసతులు కల్పించే దిశగా పయనిస్తున్నామని ప్రభుత్వ చీఫ్‌విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని 32వ వార్డులో నూతనంగా చేపట్టిన సిసి రోడ్డును శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ జీవి మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి అభివద్ధి కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో మున్సిపాలిటీలు ఒక్క అడుగు కూడా ముందుకు వెళ్లలేదన్నారు. పట్టణంలోని ప్రతివార్డులో ప్రజా సమస్యలను తెలుసుకుని మౌలిక వసతులు కల్పించడంతోపాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. 32వ వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగ మూర్తి ఆధ్వర్యంలో 31, 32 వాటిలో అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావటం, నిధులు కేటాయించిన వెంటనే లింగమూర్తి చొరవతో సిసి రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పైప్లైన్ నిర్మాణం పనులు పూర్తిచేయడం అభినందనీయ మన్నారు. పట్టణంలో శాశ్వత తాగునీటి పథకం చేపట్టడమే తన ఆశయమని,210 కోట్లతో పనులు చేపట్టి తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలోని 32 వార్డుల్లో రహదారులు, డ్రైనేజీలు, పైపులైన్లు రైతుల మౌలిక వసతుల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వివరించారు. వార్డు కౌన్సిలర్ వాసిరెడ్డి లింగమూర్తి, కమి షనర్ సుభాష్ చంద్రబోస్, కూటమినాయకులు పాల్గొన్నారు.

బల ప్రదర్శనతో న్యాయ వ్యవస్థపై తప్పుడు సంకేతాలు

టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

న్యాయస్థానాల ఎదుట నేరస్తుల బలప్రదర్శనతో న్యాయ వ్యవస్థపై ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శుక్రవారం టిడిపి జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ పోకడలు రాజ్యాంగ విరుద్ధ చర్యలపై న్యాయస్థానాలు కఠినంగా వ్యవహరించాలన్నారు. అడ్డగోలుగా ఆర్థిక నేరాల కు పాల్పడి 16 నెలలు జైలు జీవితం గడిపిన జగన్మోహన్ రెడ్డి తాజాగా సిబిఐ కోర్టుకు హాజరయ్యే క్రమంలో హంగామా సృష్టించడం ప్రజాస్వామ్య నిబంధనలకు పూర్తి విరుద్ధ మన్నారు. గౌరవించాల్సిన న్యాయస్థానాలు, న్యాయ మూర్తుల ఎదుట బలప్రదర్శనలు చేయడం కోర్టుకు గైర్హాజరు అవ్వాలని జగన్మోహన్ రెడ్డి ముందస్తు ప్రణాళికలో భాగమే నని తెలిపారు. న్యాయస్థానాలు అందరి విషయంలో ఒకే విధంగా ఉంటాయనే భావనను ప్రజలకు కలిగించడంలో న్యాయ వ్యవస్థ పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. జగన్ నియంతృత్వ పోకడలు, రాజ్యాంగ విరుద్ధ చర్యలపై న్యాయ స్థానాలు ప్రత్యేక దృష్టి సారించి, భవిష్యత్‌లో ఇలాంటి తరహా ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.



గుంతలను పూడుస్తున్న కార్మికులు

రహదారికి మరమ్మతులు

ప్రజాశక్తి - అచ్చంపేట

కొన్ని రోజులుగా అచ్చంపేట-సత్తనపల్లి వెళ్లే రహదారిలో లో-లెవల్ చెప్తాపై గుంటలు ఏర్పడి వాహనదారులు తీవ ఇబ్బందులు గురికావడంతో శుక్రవారం ఆదారిలో గ్రావెల్ తోలి గుంటలను పూడ్చి వేశారు. స్థానికులు ఎమ్మెల్యే కార్యాలయానికి ఫిర్యాదు చేయడంతో స్పందించిన టిడిపి నాయకులు వెంటనే మరమ్మత్తులు పనులు చేయించారు.

నూతన ఎస్‌ఐగా మణికృష్ణ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి - రాజుపాలెం



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్‌ఐ మణికృష్ణ

రాజుపాలెం పోలీస్‌స్టేషన్ నూతన ఎస్‌ఐగా సిహెచ్ మణికృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం మణికృష్ణ బాధ్యతలు స్వీకరించారు. గతంలో రొంపిచర్లలో విధులు నిర్వహించిన ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా రాజుపాలెం స్టేషన్‌కి బదిలీ అయ్యారు. నూతన ఎస్‌ఐకి స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.



పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన జట్లు

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి - మాచర్ల

విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడల్లో రాణించి, తాము చదివిన విద్యాలయాలకు, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని పల్నాడు జిల్లా బి జోన్ సెక్రెటరీ, జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు అనిల్ అన్నారు. శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాలలో భాగంగా సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ, శ్రీ సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో ఇంటర్ స్థాయి వాలీబాల్ పోటీలు శ్రీ సత్య సాయి విద్యా విహార్‌లో గురువారం, శుక్రవారం జరిగాయి. పట్టణంలోని ఆరు పాఠశాలల మధ్య పోటీలు జరిగాయి. బాలుర హైస్కూల్ మొదటిస్థానం, సత్యసాయి విద్యా విహార్ రెండవ స్థానం, కిడ్స్ పాఠశాల మూడవ స్థానం లో నిలిచాయి. సత్యసాయి ఎడ్యుకేషనల్ సెక్రటరీ అక్కినేని అనిల్, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ జక్కా శ్రీనివాసరావు శ్రీ సత్యసాయి విద్యా విహార్ ప్రిన్సిపల్ వై.రమాదేవి, వైస్‌ప్రిన్సిపల్ మధురవాణి పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

పత్తిలో అంతరసాగు పద్ధతిపై శిక్షణ

ప్రజాశక్తి-దాచేపల్లి

కృషి విజ్ఞాన కేంద్రం దర్శి వారి ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని రామాపురం గ్రామ పరిధిలో పత్తి లో దగ్గర అంతర సాగు పద్దతి శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. ముందుగా పొలాలలో ప్రత్తి పంటలను పరిశీలించి అనంతరం శిక్షణా కార్యక్రమంలో డాక్టర్. వెంకటేశ్వరరెడ్డి, సేద్య విభాగం కేవీకే మాట్లాడుతూ మొక్కకు మొక్కకు అడుగు పాటించడం వలన, 45 నుండి 50 రోజుల వయసులో వాతావరణ అనుకూలతని బట్టి మెపిక్యాట్ 150ఎంఎల్ ఒకసారి, 70రోజుల తరువాత ఎకరానికి 200 ఎంఎల్ ఇంకోసారి పిచికారి చేయాలని సూచించారు. ఇలా చేయడం వలన 20శాతం అధిక దిగుబడి వస్తుందని గులాబి రంగు పురుగుల ఉధృతి తగ్గించవచ్చని అన్నారు. మొక్క జొన్న, వరిగ, శనగ, పంటల ను వేసుకోవచ్చునని తెలియజేసారు. పత్తి పంటలలో వచ్చు చీడపీడలకు ఏ మందులు పిచికారి చేయాలో వివరిం చారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వెంక టేశ్వర్లు, సిబ్బంది, కృషి విజ్ఞాన కేంద్రం సిబ్బంది కె.భవ్య, ఎమ్.వెంకటేశ్వర్లు నాయక్, వివేక్, భువనేశ్వరీ, రైతులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

విద్యార్థులకు కంటిపరీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కుంచనపల్లి ఎంపీపీ పాఠశాలలో జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం శుక్రవారం ఏర్పాటు చేశారు. గుంటూరు జిల్లా అంధత్వ నివారణ సంస్థ, కుంచనపల్లి అర్బన్ ప్రైమరీ సెంటర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 13 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 8 మంది విద్యార్థులకు కళ్ళజోళ్ళు అవసరమని నూతక్కి మెడికల్ ఆఫీసర్ ఎన్.శివరామకృష్ణ తెలిపారు. ఇద్దరు విద్యార్థులకు మెల్లకన్ను కారణంగా మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్‌లో సర్జరీ చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కుంచనపల్లి ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లంకా నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ఎన్.సుధారత్నకుమారి, ఆర్.దుర్గా దేవి, ఎం.దుర్గాదేవి, వై.సృజన, లాల్ అహ్మద్, అర్బన్ ప్రైమరీ సెంటర్ సిబ్బంది పి.జయసుధ, ఆశా వర్కర్లు కె.శ్యామల, కే భారతి, బి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

ప్రజాశక్తి - కొల్లిపర

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మండల వ్యవసాయ అధికారి ఎన్.శ్రీనివాస్ రెడ్డి రైతులకు సూచించారు. శుక్రవారం ఆయన రైతులు పండించిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. ఏ రైతు కూడా నాణ్యత ప్రమాణాలు ఉన్న తన పంటని కనీస మద్దతు ధర కన్నా తక్కువ అమ్ముకోవాల్సిన అవసరం లేదని, దళారులు, మధ్యవర్తుల, మిల్లర్ల చేతిలో పడి మోసపోవద్దన్నారు. రైతు తాము అమ్మదలచిన ధాన్యాన్ని వాట్సప్ యాప్ ద్వారా షెడ్యూల్ చేసుకోవచ్చునని తెలిపారు. అందుకుగాను రైతు తమ వాట్సాప్ ద్వారా నెంబరు 7337359375 హాయ్ అని మెసేజ్ పంపి షెడ్యూల్ చేసుకోవచ్చని తెలియజేశారు. ఆర్ఎస్‌కెల నందుగల టెక్నికల్ సిబ్బంది ధాన్యం నాణ్యతను పరిశీలించేందుకు రైతు కల్లం వద్దకే వచ్చి నాణ్యతను పరిశీలిస్తారని, వారు ఏ రోజు వస్తారో కూపన్ ద్వారా తెలియజేస్తారని, రైతులు కూపన్ కచ్చితంగా తీసుకోవాలని సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని పమిడివారిపాలెం గ్రామంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల తహశీల్దార్ ఎస్.హేనా ప్రియ, మండల వ్యవసాయ అధికారి ఐ.సుబ్రహ్మణ్యం శుక్రవారం ప్రారంభించారు. క్వింటాలు గ్రేడ్ ఏ రకం వరి ధాన్యం 2,389 రూపాయలు మద్దతు ధరకు కొనుగోలు చేస్తారని తెలియజేశారు. వ్యవసాయాధికారి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాలకు, జిడిసిఎంఎస్ పెదనంది పాడుకు శుక్రవారం 79.2 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని తెలిపారు. అనంతరం వరగాని రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి రైతులకు యూరియా, సబ్సిడీపై శనగ విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిడిసిఎంఎస్ అధికారులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని ఎంపీపీ షేక్ జబీన్ రైతులకు సూచించారు. మండలంలోని ఈమని గ్రామంలోధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ వ్యాపారస్తులు 77 కేజీల బస్తా 1450 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం 77 కేజీలు 1786 అవుతుందని అందువలన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోని రైతులు అమ్ముకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ తెనాలి సహాయ సంచాలకులు ఆర్.విజయబాబు మాట్లాడుతూ దుగ్గిరాల, పెనుమూలి, చిలువూరు, పెదపాలెం, ఈమని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కేశంనేని శ్రీ అనిత, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణప్రసాద్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పసుపులేటి సాయి చైతన్య, ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు, డి.టి.కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి చర్యలు : మంత్రి మనోహర్

ప్రజాశక్తి - తెనాలి

గ్రామాల్లో అంతర్గత రోడ్లు, సైడ్ డ్రెయిన్ల నిర్మాణం ఆవశ్యకతను గుర్తించామని వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. రూరల్ గ్రామం సంగంజాగర్లమూడిలో శుక్రవారం మెగా శానిటేషన్ డ్రెయిన్ నిర్వహించారు. గ్రామంలో అధికారులతో కలియ తిరిగారు. డ్వాక్రా మహిళలు పదిమంది కలిసి విజ్ఞాన్ యూనివర్సిటీ యూనిఫామ్ కుడుతున్న విషయాన్ని గమనించారు. వారికి ప్రభుత్వ పరంగా బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని డిఆర్‌డిఏ ఏపీఎం కె.జయశ్రీని ఆదేశించారు. గ్రామంలో పీహెచ్సీ, పాఠశాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ, ఎంపీడీవో అత్తోట దీప్తి, పంచాయతీ కార్యదర్శి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

స్థానిక బోస్ రోడ్డు లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 19 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో లబ్ధిదారులు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

రైతు బజార్ ప్రారంభించిన మంత్రి మనోహర్

స్థానిక కొత్తపేటలోని జీవిత బీమా సంస్థ కార్యాలయం సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసన రైతు బజార్ను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారులు వినియోగదారుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, నాణ్యత కలిగిన కూరగాయలు విక్రయించాలని వ్యాపారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె రామప్పలనాయుడు, నాయకులు టి వెంకటరమణరావు, హరిదాసు గౌరీ శంకర్, ఎస్టేట్ ఆఫీసర్లు, వ్యాపారులు పాల్గొన్నారు.

14న షైన్ ఆనాధ శరణాలయం వార్షికోత్సవం

ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన ప్రముఖులు

ప్రజాశక్తి - మంగళగిరి

డిసెంబర్ 14వ తేదీన షైన్ అనాధ శరణాలయం వార్షికోత్సవం నిర్వహిస్తున్నట్లు ఫౌడేషన్ ఛైర్మన్ డి.జి.నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వార్షికోత్సవ ఆహ్వాన పత్రికలను మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వేమూరి బాలకృష్ణ ఆవిష్కరించారు. బాలకృష్ణ మాట్లాడుతూ శరణాలయం నిర్వాహకులు కొత్త భవనం నిర్మాణం చేసి ఏడేళ్లుగా బాలబాలికలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ సేవలందించడం అభినందనీయమన్నారు. పుర ప్రముఖులు నన్నపనేని నాగేశ్వరరావు మాట్లాడుతూ శరణాలయంలో ప్రతి ఏడాది వార్షికోత్సవం నిర్వహిస్తూ బాల బాలికలు స్వయంగా శిక్షణ పొంది ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాల వలన వారిలోని కళారూపాలను బయటకు తీసుకురావడానికి ఒక వేదికగా ఉంటుందన్నారు. పెదవడ్లపూడి మాజీ సర్పంచ్ అన్నే చంద్రశేఖర్ మాట్లాడుతూ 11 సంవత్సరాలు అద్దె భవనంలో ఉండి పిల్లలకు సేవలందించి, ఏడేళ్ల నుంచి సొంత భవనంలోకి వచ్చి బాల బాలికలకు అన్నీ తానై సేవలందిస్తున్న శరణాలయం నిర్వాహకులు నాయక్ దంపతుల కృషి, పట్టుదల పలు ధార్మిక సంస్థలకు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ మన్నెం రమేష్ బాబు, వివిధ రంగాల ప్రముఖులు అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, గాజుల శ్రీనివాసరావు, తుల్లిమిల్లి రామకృష్ణ, కొలిశెట్టి రాము, వీవీ ప్రసాద్, మేకల మోహనరావు, గోవాడ రవి, అందే మురళీ మోహనరావు, మాజేటి గోపాలకఅష్ణ, పందేటి సాంబశివరావు, బైరబోయిన శ్రీనివాసరావు, శరణాలయం నిర్వాహకురాలు సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



ఆహ్వాన పత్రికలను ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా పారేపల్లి మహేష్ నియామకం



ప్రమాణస్వీకారం చేస్తున్న పారేపల్లి మహేష్

ప్రజాశక్తి - మంగళగిరి

స్వర్ణకార సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా పారేపల్లి మహేష్‌ను రాష్ట్ర స్వర్ణకార సంఘం నియమించింది. ప్రధాన కార్యదర్శిగా షేక్ హిదాయితుల, కోశాధికారిగా వేములూరి వెంకట సాయి కృష్ణలకు బాధ్యతలు అప్పగించారు. నూతన కమిటీ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ శుక్రవారం ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వేణుమాధవ్ మాట్లాడుతూ గతంలో కూడా జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన మహేష్‌కు మరోసారి అవకాశం ఇవ్వడం రాష్ట్ర సంఘం తీసుకున్న సానుకూల నిర్ణయమన్నారు. స్వర్ణకారుల కార్పొరేషన్‌కు పాలకవర్గం ఏర్పాటు చేసి, నిధులు కేటాయింపుపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణకార సంఘాలకు చెందిన పలువురు ముఖ్య నాయకులు హాజరయ్యారు.

ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలోని వి.జె డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ ఆధ్వర్యంలో ఆత్మకూరు గ్రామంలో నిర్వహించిన ఏడు రోజుల ప్రత్యేక శిబిరం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. శిబిరం చివరి రోజు విద్యార్థులు గ్రామంలోని ఇంటింటికి చేరుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు స్థితిని సర్వే ద్వారా పరిశీలించారు. ప్రజలకు చేరవలసిన సేవలు, పథకాలు సమర్థవంతంగా లబ్ధిదారులకు అందుతున్నాయా అనే అంశాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ముగింపు సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వి.దివ్యతేజోమూర్తి మాట్లాడుతూ నిజమైన విద్య సేవలోనే ఉందని, గ్రామాల్లో పనిచేసే అనుభవం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, మానవ విలువల పెంపుకు దోహదం చేస్తుందని తెలిపారు. కళాశాల కార్యదర్శి & కరస్పాండెంట్ ప్రగడ రాజశేఖర్ మాట్లాడుతూ "ఏడు రోజుల శిబిరం విద్యార్థుల్లో సమాజం పట్ల జాగ్రత్త, బాధ్యతను పెంచిందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నాదెళ్ల శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ గంజి లక్ష్మి, ప్రోగ్రాం అధికారులు శిఖ శంకర్, గోచిపాత సురేష్ బాబు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.



ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ముఖ్య అతిథులు



జాబ్ మేళా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న చిల్లపల్లి శ్రీనివాసరావు

డిసెంబర్ 13న మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి - మంగళగిరి

డిసెంబర్ 13వ తేదీన గుంటూరు హిందూ ఫార్మసీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఏపీఎంఎస్ఐడిసి ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు క్యాంప్ కార్యాలయంలో జాబ్‌మేళా పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జాబ్ మేళాతో యువతకు ఉపాధిని దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు, కోశాధికారి, ట్రెజరర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ, సంఘ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య పనులు చేస్తున్న సిబ్బంది

మంచాల లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని మంచాల గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపిడివో టి.ఊహరాణి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణకు చిరునామాగా మండలాన్ని రూపొం దించటమే లక్ష్యమన్నారు. డిప్యూటీ ఎంపీడీవో ఎం.రవిశంకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో ఎం.రవిశంకర్ మాట్లాడుతూ గ్రామంలో ప్రశాంత వాతావరణానికి, జీవ వైవిధ్యానికి అనుకూలంగా నిలిచే విధంగా చెత్త తొలగించి శుభ్రపరిచిన ప్రదేశాల్లో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మండలనేని శ్రీనివాసరావు, జనసేన మండల అధ్యక్షులు చందు శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శులు జి.వి.వెంకటసుబ్రహ్మణ్యం, జి.శ్రీనివాసరావు, ఎంసిఓ ఎస్.వి.ఎం.జి.ప్రసాద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ దివ్య, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఎన్.ఎం.ఎం.ఎస్. పరీక్షలకు శిక్షణ

ప్రజాశక్తి - పెదనందిపాడు

స్థానిక పిఎఎస్ కళాశాలలో శిక్షణ ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు శుక్రవారం ఒక రోజు శిక్షణ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు సౌజన్యంతో మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. శ్రీధర్ శిక్షణ తరగతులు నిర్వహించినారు. 110 మంది విద్యార్థులు తరగతుల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖాధికారులు సిహెచ్.రమేష్‌బాబు, పి.జాకబ్, కె.ఎఫ్.కెనడి, కె.విజయభాస్కర్, కళాశాల ప్రిన్సిపాల్ జి వీరరాఘవయ్య, తేళ్ల నారాయణ విజ్ఞాన మందిరం పెదనందిపాడు కన్వీనర్ దొప్పలపూడి రమేష్‌బాబు పాల్గొన్నారు.

శనగలో విత్తన శుద్ధిపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి - ఫిరంగిపురం

శనగ సాగులో విత్తన శుద్ధిపై స్థానిక వ్యవసాయ సంచాలకులు ఐ.సునీత, వ్యవసాయాధికారి జె.వాసంతి, రాజవంశి శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పొనుగుపాడు గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో శనగ విత్తనం వేసుకునే ముందు కిలో విత్తనానికి 10 గ్రాముల ట్రైకోడెర్మావిరిడి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని తెలిపారు. రబీలో మొక్కజొన్న, శనగ, ఇతర పంటలపై తీసుకోవాల్సిన యాజమాన్య చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ సుభాని, గ్రామ వ్యవసాయ సహాయకులు షెహనాజ్, వేణుబాబు, హకీం, గ్రామ రైతులు పాల్గొన్నారు.

న్యాయదేవత విగ్రహం ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లా కోర్టు ఎదుట జిఎంసి ఏర్పాటు చేసిన న్యాయదేవత విగ్రహాన్ని శుక్రవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయి కల్యాణ చక్రవర్తి నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, ఇతర జిల్లా జడ్జీలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నగర కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మిషన్ గ్రీన్ గుంటూ రులో భాగంగా నగర సుందరీకరణ, పచ్చదనం పెంపునకు నగర ప్రజలు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల భాగస్వామ్యంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందులో భాగంగా ఈ సీజన్‌లో 5 లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. రోడ్ల సుందరీకరణలో జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద యోగాంధ్ర సందర్భంగా సూర్య నమస్కారాల ప్రతిమలు, ప్రస్తుతం జిల్లా కోర్ట్ దగ్గర న్యాయ దేవత విగ్రహాన్ని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో మొదటి అడిషనల్ జిల్లా జడ్జి విఎఎల్ సత్యవతి, 3వ అడిషనల్ జిల్లా, సెషన్స్ జడ్జి సిహెచ్.వి.ఎన్.శ్రీనివాసరావు, 4వ అడిషనల్ డిస్ట్రిక్ సెషన్స్ జడ్జి ఆర్.శరత్‌బాబు, ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ అఫెన్స్ జడ్జి షమీమ్ పర్వీన్ సుల్తానా బేగం, గుంటూరు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై.శివ సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి, నగర కమిషనర్



బిజిఎస్‌యు బృందంతో లావు రత్తయ్య

విజ్ఞాన్స్ వర్సిటీని సందర్శించిన బిజిఎస్ యూనివర్సిటీ బృందం

ప్రజాశక్తి-గుంటూరు

యూఎస్ఏ- ఓహి యోలోని బౌలింగ్ గ్రీన్ స్టేట్ యూనివర్సిటీ ప్రతినిధుల బృందం శుక్రవారం వడ్లమూడి లోని విజ్ఞాన్స్ యూనివర్సిటీని సందర్శిం చారు. బీజీఎస్‌యూ ప్రెసిడెంట్ డాక్టర్ రోడ్నే కే.రోజర్స్, అడ్వకేట్ డాక్టర్ సాండ్రా బీ.ఎర్లే, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి క్రోవి, అకడమిక్ అఫైర్స్ వైస్ ప్రొవోస్ట్ డాక్టర్ రోడ్నే కే. రోజర్స్, కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, ఇన్నోవేషన్ డీన్ డాక్టర్ వేల్ మోక్తర్ తదితరులు ఈ బృందంలో ఉన్నారు. ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ పీ. నాగభూషణ్ మాట్లాడుతూ విజ్ఞాన్స్-బీజీఎస్‌యూ మధ్య ఉన్న అవగాహన ఒప్పందం కేవలం విద్యార్థి మార్పిడికి మాత్రమే కాకుండా అంతర్జాతీయ విద్యా-పరిశోధనా సహకారం అని తెలిపారు. రెండు యూనివర్సిటీల అధ్యాపకులు ఒకరికొకరు వర్సిటీల్లో తాత్కాలికంగా బోధించే అవకాశం ఉంటుందన్నారు. బోధనా నాణ్యత పెరగడం, గ్లోబల్ టీచింగ్ ఎక్స్‌పోషర్, నూతన సిలబస్ రూపకల్పనకు సహకారం లభిస్తాయన్నారు. విజ్ఞాన్స్, బీజీఎస్‌యూ పరిశోధకులు కలిసి అంతర్జాతీయస్థాయి పరిశోధన పత్రాలు ప్రచురించేందుకు, పేటెంట్ల కోసం సంయుక్తంగా దరఖాస్తులు చేసుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు చెప్పారు. రెండు వర్సిటీల మధ్య సంయుక్త ఇన్నోవేషన్ సెంటర్లు, ల్యాబ్‌లు, శిక్షణా కార్యక్రమాలు చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. విజ్ఞాన్స్ అధ్యాపకులకు బీజీఎస్‌యూలో సబాటికల్ రీసెర్చ్ అవకాశాలు, బీజీఎస్‌యూ విద్యార్థులు విజ్ఞాన్స్‌లో సెమిస్టర్ ఎక్స్‌చేంజ్ ప్రోగ్రామ్, విజ్ఞాన్స్ విద్యార్థులు అమెరికాలో సమ్మర్ రీసెర్చ్ ఇంటర్న్‌షిప్‌లు, స్టార్టప్ ఐడియాలను బీజీఎస్‌యూ ల్యాబ్‌లలో టెస్ట్ చేసుకునే ప్రత్యేక సౌకర్యం, రెండు వర్సిటీల మధ్య ఇన్నోవేషన్, ఎంట్రప్రెన్యూర్‌షిప్, బిజినెస్ ఇంక్యుబేషన్ లో సంయుక్తంగా ప్రోగ్రామ్‌లు, తదితర కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు తదితరులు పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులతో కళాశాల సెక్రెటరీ

జియోనిక్స్ కంపెనీలో ఆర్‌విఆర్ జెసి విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు

జియోనిక్స్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఆర్‌విఆర్ అండ్ జెసి కాలేజి ఎంబిఎ విద్యార్థులు 13 మంది ఎంపిక అయ్యారని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని తెలిపారు. కార్పొరేట్ గ్రోత్ అనలిస్ట్ హోదాలో వార్షికంగా రూ.3 నుండి 4 లక్షల ప్యాకేజితో నియమించబడి, ఇంటర్న్‌షిప్ సమయంలో నెలకు రూ.15వేలు స్టైఫండ్ అందుకుంటారన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను శుక్రవారం కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డక్టార్ కె.కృష్ణప్రసాద్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారులు సిహెచ్.శ్రీనివాసరావు, డాక్టర్ కె.సురేష్‌బాబు, ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ టి.శ్రీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

24న రాజ్యాంగంపై అవగాహన సెమినార్

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులు, మహిళలకు రాజ్యాంగంపై అవగాహన పెంచటానికి ఈనెల 24న సాయంత్రం 5 గంటలకు బ్రాడీపేటలోని జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న అవగాహన సెమినార్‌ను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. శుక్రవారం బ్రాడీపేటలో సెమినార్ ఆహ్వానపత్రాలను ఆవిష్కరించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ – జాషువా – పూలే – పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ సెమినార్‌లో జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, తదితరులు పాల్గొంటారని బి.విల్సన్ తెలిపారు. ఈ సమినార్‌లో కెఎస్ లక్ష్మణరావు రూపొందించిన బాలల కోసం రాజ్యాంగం పుస్తకం ఆవిష్కరించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి, విసికె పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కె.జయసుధ, ఆవాజ్ రాష్ట్ర నాయకులు చిష్టి పాల్గొన్నారు.



ఆహ్వానపత్రాలు ఆవిష్కరిస్తున్న లక్ష్మణరావు, లక్ష్మణరెడ్డి తదితరులు

కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాలి

సిఐటియు గుంటూరు నగర మహాసభలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ - నూతన కన్వీనింగ్ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై అన్ని రంగాల కార్మికులు ఐక్యంగా పోరాడాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన గుంటూరు నగర మహాసభకు బి.సత్యనారాయణ, టి.రాధ అధ్యక్షత వహించారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కార్మికుల వల్ల నష్టాలబాట పట్టిందని మాట్లాడటం సరికాదన్నారు. ఎన్నికల్లో ఒక విధంగా, ఎన్నికలు అయ్యాక మరొక విధంగా ప్రభుత్వం మాట్లాడుతుందన్నారు. చంద్రబాబునాయుడికి చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ రంగ సంస్థ అయిన విశాఖ ఉక్కుకు సొంత గనులు కేటాయించేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తుందన్నారు. సంపద సృష్టిస్తున్న కార్మికులను పట్టించుకోకుండా కార్పొరేట్లను కీర్తిస్తూ, పెట్టుబడిదారులు సంపద సృష్టికర్తలు అని చెప్పటం సరికాదన్నారు. రాష్ట్రంలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్', "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' పేరుతో పెద్దపెద్ద పరిశ్రమల అధిపతులకు వేల కోట్లు రాయితీలు ఇస్తూ ప్రజలపై భారాలు మోపుతుందని విమర్శించారు. ఇటీవల అసెంబ్లీలో 8 గంటల పనివిధానాన్ని 10 గంటలకు పెంచుతూ చట్టాన్ని సవరించారని, అవసరమైతే 13 గంటలకు పెంచుకోవచ్చని, మహిళలతో రాత్రిపూట కూడా పనిచేయించుకోవచ్చని నిర్ణయించారన్నారు.దీనిని బట్టే ప్రభుత్వం కార్మికుల పక్షమో, యజమానుల పక్షమో అర్థం అవుతుందన్నారు. ఇన్ఫోసిస్ నారాయణమూర్తి వంటి పెట్టుబడిదారులు 72 గంటలు పనిచేయాలని మాట్లాడుతున్న చందంగా చంద్రబాబు కూడా పనిగంటలు పెంచుతున్నారన్నారు. పెట్టుబడిదారులకు వస్తున్న లాభాల్లో మాత్రం కార్మికులకు ఎలాంటి వాటా ఇవ్వరని విమర్శించారు. కార్మికుల వేతనాలు, సౌకర్యాలు రోజురోజుకీ దిగజారుతున్నాయన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గాన్ని ఐక్యం చేసి సిఐటియు పోరాటాలు నిర్వహిస్తుందని తెలియజేశారు. నంబర్ 23, 24 తేదీలలో తాడేపల్లిలో జరగనున్న జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా నాయకులు కె.నళినీకాంత్ మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా పోరాడితే విజయాలు సాధిస్తారని, ఎన్నికల్లో వివిధ రంగాలలో నిర్వహించిన పోరాటాలే అందుకు నిదర్శనమని అన్నారు. డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకూ విశాఖ పట్టణంలో జరిగే సిఐటియు అఖిల భారత మహాసభల జయప్రదానికి కార్మికులు, ఇతర వర్గాలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాసరావు, బి.ముత్యాలరావు కార్యకలాపాల నివేదిక ప్రవేశపెట్టారు. అనంతరం సిఐటియు గుంటూరు నగర కన్వీనర్‌గా బి.ముత్యాలరావు, కో కన్వీనర్‌గా కె.శ్రీనివాసరావు సహా 17 మందితో నూతన కన్వీనింగ్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ మహాసభలో వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దండా లక్ష్మీనారాయణ

100 రోజుల్లో 100 గ్రామాల్లో పర్యటన

సిఎంకు వివరించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని సచివాలయంలో కలిశారు. తన నియోజకవర్గంలో నూతనంగా చేపట్టబోయే "100 రోజులు - 100 గ్రామాలు " కార్యక్రమంపై భాష్యం ప్రవీణ్ ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజల వద్దకే పాలన స్ఫూర్తితో ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యలను గ్రామం లోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని రూపొందించినట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ ను సిఎం చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. పలు సలహాలు, సూచనలు అందచేశారు. నియోజకవర్గ అభివద్ధిపై ప్రవీణ్ సిఎంతో చర్చించారు. 100 రోజులు - 100 గ్రామాలు కార్యక్రమాన్ని తలపెట్టినందుకు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌ను సిఎం అభినందించారు.



కార్మికుల సమస్యలను సకాలంలో పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

కార్మికులు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జిఎంసి నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రీవెన్స్‌లో అందిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, పరిష్కారం కాకపోతే కారణాలను అర్జీదారులకు తెలియజేయాలని ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పూనేపల్లి శ్రీనివాసరావు, నగర ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు కోరారు. జిఎంసి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో కార్మికుల సమస్యలపై యూనియన్ నాయకులు అర్జీ అందచేశారు. ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్ మాదిరిగానే కార్మికుల ప్రత్యేక గ్రీవెన్స్‌లోనూ సమస్యలను నమోదు చేసి, పరిష్కారం కోసం తీసుకున్న చర్యలను కార్మికులకు తెలియజేయాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికులకు గురువారం ఒకపూట సెలవు కాబట్టి వర్కర్స్ కొరకు నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్‌ను గురువారం నిర్వహించాలని కోరారు. ఇంజనీరింగ్ కార్మికులకు వారి విద్యార్హతలను బట్టి స్కిల్డ్, సెమీ స్కిల్డ్ జీతాలు చెల్లించాలని, గతేడాది బుడమేరు వరద సహాయ పనుల్లో పని చేసిన కార్మికులకు ఇచ్చిన వస్త్రాలు, వెహికిల్ షెడ్ కార్మికులకు ఇంత వరకూ ఇవ్వలేదన్నారు. అలాగే కార్మికులకు ఇచ్చిన వస్త్రాలు పాడైనందున కొత్త వస్త్రాలు ఇవ్వాలని కోరారు. వెహికల్ షెడ్ సిబ్బందికి గతంలోవలె యూనిఫారం ఇవ్వాలన్నారు. అదే విధంగా మద్దాల గ్రేస్ బాబు అనే డ్రైవర్ 2023 నవంబర్ 28న మరణించగా వారి కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉందని, అతని భార్యకు ఉద్యోగం ఇవ్వాలని అనేకసార్లు మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరిగానని, పిల్లలను చదివించుకోవడానికి, కుటుంబ పోషణకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కాబట్టి కారుణ్య నియామకం కింద ఉపాధి కల్పించాలని అనేకసార్లు విన్నవించుకున్నా అధికారులు పట్టించుకోవడంలేదని జానకీ కన్నీటి పర్యంతం అయ్యారు. ఇప్పటికైనా కారుణ్య నియామకం క్రింద ఉపాధి కల్పించాలని, లేకపోతే తనకు చావు తప్ప గత్యంతరం లేదని ఆమె అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు.



గ్రీవెన్స్‌లో అర్జీ అందచేస్తున్న నాయకులు